

# శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


## జిల్లా ప్రజాపరిషత్ ఉద్యోగులకు పదోన్నతులు



**నెల్లూరు అర్బన్, జూలై6, ప్రభాతవార్త** జిల్లాలో నూతన జిల్లా పరిషత్ కార్యాలయం లో గురువారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆనం అరుణమ్మ, జిల్లా ప్రజాపరిషత్ సీఈవో చిరంజీవి,జిల్లా ప్రజాపరిషత్ యాజమాన్య పరిధిలో పనిచేయుచున్న నలుగురు సీనియర్ సహాయకులకు పరిపాలన అధికారులుగా పదోన్నతులు కల్పించి వారికి నియామక ఉత్తర్వులు అందించడం జరిగింది.

## ప్రజలందరి సంక్షేమంకోసమే జగనన్న సురక్ష



**వింజమూరు, జులై5ప్రభాతవార్త:** రాష్ట్రప్రజలందరి సంక్షేమమే జగన్న సురక్ష పథక ం లక్ష్యమని జిల్లా కోఆపరేటివ్ అధికారి వి.సుధాభారతి పేర్కొన్నారు. గురువారం వింజమూరులోని 1వ సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయం ద్వారా ప్రజలకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా పాలనాధికారి ఆదేశాల మేరకు జగన్న సురక్ష పథకం లక్ష్యాన్ని నెరవేర్చేందుకు జిల్లాలోని అన్ని సచివాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రజలకు నిర్దేశించిన 12రకాల సేవలను ఉచితంగా అందిస్తున్నారా లేదా అన్న విషయంపై పరిశీలిస్తున్నా మన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ సంక్షేమ, ఎడ్యుకేషన్ అసిస్టెంట్ ప్రవీణ, గ్రామమహిళా సంరక్షణా కార్యదర్శి వి.రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలను గాలికొదిలేసిన వైకాపా ప్రభుత్వం



**నెల్లూరు,జులై6 ప్రభాతవార్త-విద్య** ప్రజా సమస్యలను, రాష్ట్రాభివృద్ధిని వైకాపా ప్రభుత్వం గాలికి వదిలేసిందని జనసేన జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. జనం కోసం జనసేన,గడపగడపకు జనసేన కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఆయన నగరంలోని స్థానిక ఎనిమిదవ డివిజన్ బివిఎస్ హైస్కూల్ వినాయకుని ఆలయం ప్రాంతాల్లో పర్యటించి ప్రజలతో మాట్లాడి స్థానిక సమస్యలను తెలసుకున్నారు. ఈ సందర్భంగా మనుక్రాంత్ మాట్లాడుతు అవసరంలేని కార్యక్రమాలకు సంక్షేమం అనే పేరుపెట్టి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి రాష్ట్ర ఖజానాను ఖాళీ చేస్తూ రాష్ట్రాని అప్పుల పాలు చేశారని ఆరోపించారు. రాష్ట్రాబివృద్ధి అంటే కేవలం బటన్ నొక్కటం మాత్రమే కాదని, ప్రజల స్థితిగుతులు, జీవన శైలి మెరుగుపరచటమన్నారు. వైకాపా ప్రభుత్వ హాయాంలో ఏ ఒక్కరు సంతోషంగా లేదని ఆవేదన వ్యక్తంచేశారు. నగరంలో స్థానికంగా అనేకసమస్యలు తాండవిస్తుంటే అధికారులు పట్టించుకోక పోవటం దారుణమన్నారు. అసమర్ధ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ తమ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జనం కోసం జనసేన, గడపగడపకు జనసేన కార్యక్రమాలను ప్రజలనుండి విశేష స్పందన లభించటం గర్వకారణమన్నారు. ఇదే స్పూర్తితో రానున్న రోజుల్లో ప్రజలకు మరింతం దగ్గరౌతామని ఆయన తెలిపారు. అనంతరం స్థానికులన పార్టీ కరపత్రాలను పంపిణీ చేసి అవగాహన కల్పించారు. తమ అధినేత పవన్‌కళ్యాణ్‌ను రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిని చేసుకోవటమే ధ్యేయంగా పారీ శ్రేణులు పనిచేయ్యాలని పిలుపునిచ్చారు. జనసేన నగర అధ్యక్షులు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు, రాము, సంతోష్ పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జడ్‌పి సిఇఓ



**నెల్లేవల్లి(రామూరు), జూలై 06ప్రభాతవార్త** మండలంలోని నెల్లేపల్లి సచివాలయం పరిధిలో గురువారం నిర్వహించిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ సిఇఓ చిరంజీవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులతో సమావేశమై వారికి అవసరమైన అన్ని పత్రాలను ఉచితంగా అందిస్తున్నారా,లేదా అన్న విషయాలను ఆరాతీశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్టంలో అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని పథకాలు అందుతున్నాయా,లేదా అని తెలుసుకోవడంతో పాటు ప్రజలకు అవసరమైన పలు రకాలైన ధృవపత్రాలను వారికి వారి సచివాలయం వద్దనే అందజేసేందుకు గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపెట్టినట్లు చెప్పారు. సచివాలయం సిబ్బంది జాగ్రత్తగా వచ్చిన అర్జీలను పరిశీలించి వారికి సంబందింత ధృవపత్రాలను ఆందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూమాయి,నెల్లేపల్లి గ్రామ సర్పంచ్‌లు పైడిపూల చంద్రమోహన్,ఈగా శ్రీదేవి, యంపీటీసి మన్నెం సిందూజా సచివాలయం కన్వీనర్‌లు గడ్డం శ్రీధర్ రెడ్డి,ప్రసాద్,వైసిపి నాయకులు ఆందెన శంకర నారాయణ రెడ్డి, గడ్డం వెంకటరమణా రెడ్డి,అల్లం చింపిరయ్య,వెన్నపూస గోపాల్ రెడ్డి, వెన్నపూస ప్రసాద్ రెడ్డి, కందనూరు పెంచలయ్య, యంపీడీఓ అప్పాజి,వివిధ శాఖల అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## అందరి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే జగనన్న పాలన



**మర్రిపాడు, జులై 5ప్రభాతవార్త:** మర్రిపాడు మండలం నందవరం సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా ముందుగా దివంగత ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా ధృవీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు వాటిని ప్రజా ప్రతినిధులు,, అధికారులతో కలసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమ ంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి దేశంలో ఏరాష్ట్రంలో అమలు చేయని విధంగా పేద, మధ్య తరగతి ప్రజల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిని అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నారన్నారు. గడపగడపకు మన ప్రభుత ్వం కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని శాసనసభ్యులందరూ ప్రతి గడపకు వెళ్ళినప్పుడు అర్హత ఉండి కొందరు లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలు లేని కారణంగా సంక్షేమ పథకాలు అందడం లేదనే విషయం తెలుసుకొని ఆవిషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళామన్నారు. ఆయన సమస్యను పరిష్కరించేందుకు జగన్న సురక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారం రోజులపాటు సర్వే నిర్వహించి ధృవీకరణ పత్రాలు అవసరమైన వారికి అందజేసేలా కార్యక్రమాన్ని రూపొందించారన్నారు. నందవరం సచివాలయ పరిధిలో జగన్న సురక్ష పథకం కింద 802 ధృవీకరణ పత్రాల కోసం ప్రజలు దరఖాస్తు చేసుకోగా 657ధృవీకరణ పత్రాలను అందజేశామన్నారు. మిగిలినవి కూడా 15రోజుల్లో అందజేసి నూటికి నూరుశాతం పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇలా ధృవీకరణ పత్రాలను జారీ చేయడం ద్వారా పించన్లు, ఇత సంక్షేమ పథకాలకు అర్హులైన ప్రతి ఒక్కరూ అర్హత సాధిస్తారని అందరి సంక్షేమం కోసం ఆలోచించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ప్రతి ఒక్కరూ మరో ఆశీర్వదించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ మస్తాన్‌ఖాన్, వైసిఇప మండల కన్వీనర్‌బొర్రా సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు , భీమవరం సొసైటీ చైర్మెన్ మాధవరెడ్డి, ఎంపిసిటి సభ్యులు నున్నా ప్రనసాద్, స్థానిక సర్పంచ్ సుబ్బాయమ్మ, స్థానిక నాయకులు నున్నా ప్రసాద్, కృష్ణారెడ్డి, ఖాదర్‌బాషా, రామ్మోహన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ



**నెల్లూరు కార్పొరేషన్, జూలై6, ప్రభాతవార్త** మున్సిపల్ కార్మిక సంఘాల నాయకులు కత్తి శ్రీనివాసులు,వివిధ విభాగాల కార్మికులు నెల్లూరు కార్పొరేషన్ మేయర్ ఛాంబర్‌లో గురువారం మేయర్‌ను కలిసి పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. వేతనాల బకాయిలు,పి,యఫ్.ఇయస్ఐ తదితర సమస్యలను మేయర్ దృష్టికి తీసకురాగా వాటిపై మేయర్ సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరిగతగిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు,వివిధ విభాగాల కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## దేశంలోనే సంక్షేమ రధసారథి మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి



**మనుబోలు, జులై 6, ప్రభాతవార్త:** భారతదేశంలో 2750రూపాయలు పెన్షన్ ఇస్తున్న ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి అన్నారు.మండలంలోని వీరంపల్లి గ్రామసచివాలయంలో గురువారం ఉదయం జగనన్న సురక్ష సర్టిఫికేట్ల పంపిణీలో ఆయన పాల్గొని మాట్లాడారు.దేశంలో29రాష్ట్రాలల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేసినన్ని సంక్షేమపదకాలు ఎవ్వరు అమలుచేయలేదని తెలిపారు. గడప,గడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించేసమయంలో డెత్,బర్త్,ఆదార్‌లింక్ వంటి సమస్యలవల్ల కొంతమందికి సంక్షేమపదకాలు అందకపోవడంతో సి.ఎం దృష్టికి తీసుకువెళ్ళామని చెప్పారు.వీటి పరిష్కారంకోసం జగనన్న సురక్ష కార్యాక్రమంలో 11రకాల సర్టిఫికెట్లను అందజేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో 15వేల సచివాలయాలల్లో 2.65లక్షల మంది వాలంటీర్లు,15వేలమంది సచివాలయ ఉద్యోగులు జగనన్న సురక్ష కార్యక్రమం కోసం పనిచేస్తున్నారని మంత్రి తెలిపారు. సర్వేపల్లి నియోజకవర్గంలో గతంలో పనిచేసిన శాసనసభ్యులు ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు ఎంత ఖర్చుపెట్టారని తాను ఎం.ఎల్ఎ అయిన అనంతరం నియోజక వర్గానికి తెచ్చిన నిధులు నేను చేసినంత అభివృద్ధి పనులు ఎవ్వరు చేయలేదని మంత్రి సభలో ప్రకటించారు.వై.సి.పి ప్రభుత్వం బటన్‌నొక్కి అన్నివర్గాల ప్రజలకు వివిద పదకాలు వర్తింపజేస్తుందని అన్నారు.ఈసందర్భంగ మంత్రి సభలో జగనన్న సురక్ష సర్టిఫికేట్లను అందజేశారు.గ్రామ వై.సిపి నేత మాజీ సర్పంచ్ వ్యవసాయ మండలి అధ్యక్షలు జెట్టి సురేందర్‌రెడ్డి సమక్షంలో జరిగిన ఈకార్యక్రమంలో ఎం.పి.పి గుండాల వజ్రమ్మ,మండల కన్వీనర్ బి హరగోపాలల్‌రెడ్డి, తహసిల్‌దార్ శివకృష్ణయ్య, సర్పంచ్ దనరాసి సుధాకర్, ఎం.పి.టి.సి తాటిపత్రి రాఘయ్య, ఎం.పి.డి.ఒ వి.వెంకటేశ్వర్లు,వై.సి.పి నాయకులు కడివేటి చంద్రశేఖరరెడ్డి,నెట్‌క్యాప్ డైరెక్టర్ దాసరి భాస్కర్‌గౌడ్,వై.సి.పి నాయకులు మన్నిమాల సాయిమోహన్‌రెడ్డి,ఎం.పి.టి.సి గుమ్మడి వెంకటసుబ్బయ్య,నాయకులు మన్నెమాల సుధీర్‌రెడ్డి,వెందోటి భాస్కర్‌రెడ్డి ఆగ్రామ వై.సి.పి నాయకుల అలగాని శేసిరెడ్డి,అల్లారెడ్డి రవీందర్‌రెడ్డి, జట్టి సురేందర్‌రెడ్డి,బత్తల వెంకటేశ్వరరెడ్డి, సచివాలయ కార్యదర్శి కె రాజేశ్వరి,ఇ.ఒ .పి.ఆర్.డి ప్రసాద్,బద్దివోలు సర్పంచ్ ఉగ్గుమూడి శశిరెడ్డి,కొండూరు రామచంద్రారెడ్డి,జనార్దన్‌రెడ్డి,సి.ఐ సంఘమేశ్వరరావు,ఎస్.ఐ ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

## చేజర్లలో కొనసాగుతున్న ఎసిబి తనిఖీలు

**చేజర్ల, జులై6ప్రభాతవార్త:** చేజర్ల రెవెన్యూ కార్యాలయంలో రెండవరోజు గురువారం కూడా ఎసిబి అధికారులు రెవెన్యూ రికార్డుల తనిఖీ కొనసాగుతూనే ఉంది. బుధవారం సాయంత్రం చేజర్ల మండలం కొల్లపనాయుడుపల్లి సచివాలయ విఆర్‌ఒ కొమ్మి రాజా పొజిషన్ సర్టిఫికేట్ కోసం 15వేల రూపాయలు డిమాండ్ చేయడంతో అంత ఇచ్చుకోలేనని చెప్పిన రైతు చివరకు 10వేల రూపాయలకు బేరం కుదుర్చుకున్నాడు. ముందుగా 3వేల రూపాయలు ఇచ్చాడని, మిగిలిన 7వేల రూపాయలు ఇస్తే సర్టిఫికేట్ ఇస్తానని విఆర్‌ఒ చెప్పడంతో రైతు శ్రీనివాసులు నాయుడు 1902కు కాల్‌చేసి విఆర్‌ఒ విషయాన్ని ఫిర్యాదు చేయడంతో ఎసిబి అధికారులు శ్రీనివాసులుతో మాట్లాడి 7వేల రూపాయలన నగదును సమకూర్చి రెడ్‌హాండెడ్‌గా పట్టుకున్నారు. చేజర్ల రెవెన్యూ కార్యాలయంలో కొంతమంది డబ్బులు ఇవ్వందే పనిచేయడం లేదని ఫిర్యాదులు అందాయని కొంతమంది రెవెన్యూ స్థాయిలో అధికారులు ముటేషన్‌కు ఎకరాకు లక్షరూపాయల వరకు ఇవ్వాలని డిమాండ్ చేయడంతో మీ పొలాన్ని ఏమైనా అమ్ముతున్నారా లేక మా పొలాన్ని మాకు రాసి ఇచ్చేందుకు ఇంత నగదు చెల్లించాలంటూ ప్రశ్నించడంతో ముటేషన్ చేయలేమని అధికారులు చేతులెత్తేసినట్లు తెలిసింది. అయితే చేజర్ల మండలంలో ఇటీవల కాలంలో ఎన్నిముటేషన్లు జరిగాయి. వాటిలో లోపభూయిష్టమైనవి ఏమైనా ఉన్నాయా అన్న విషయంపై ఎసిబి అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని సమాచారం. గురువారం రాత్రి కూడా రెవెన్యూ రికార్డుల తనిఖీ జరుగుతూనే ఉంది. దీంతో రెవెన్యూ సిబ్బందిలో గుబులు పట్టుకుంది. ఎవరికి ఏం జరుగుతుందోనని ఆందోళనలో ఉన్నారు.

## రైతుభరోసా, విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలను పూర్తిచేయాలి



**నెల్లూరు కార్పొరేషన్,జూలై6,ప్రభాతవార్త** జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల కింద చేపట్టిన నూతన గ్రామ,వార్డు సచివాలయ భవనాలు,రైతుభరోసా కేంద్రాలు,వైఎస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాలను ప్రభుత్వం సూచించిన నిర్ణీత గడువులోగా పూర్తిచేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.ఎస్ జవహర్‌రెడ్డి గురువారం ఉదయం వెలగపూడి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీసర్వే,రెవెన్యూ అంశాలకు సంబంధించిన స్పందన గ్రీవెన్స్,వ్యవసాయ,పశుసంవర్ధకశాఖ ద్వారాఅమలు జరుగుతున్న పథకాలు,జగనన్న పాల వెల్లువ,ప్రభుత్వ ప్రాధాన్యత భవనాల నిర్మాణాల పురోగతి,ఉపాధి హామీ పథకం అమలు,జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణం నుంచి కలెక్టర్ హరినారాయణన్ పాల్గొని జిల్లాలో ప్రభుత్వ ప్రాధాన్యతా భవనాల కింద చేపట్టిన నూతన గ్రామ,వార్డు సచివాలయ భవనాలు,రైతు భరోసా కేంద్రాలు,వైయస్ఆర్ విలేజ్ హెల్త్ క్లినిక్‌ల నిర్మాణాల పురోగతిని వివరిస్తూ ప్రభుత్వం సూచించిన నిర్ణీత గడువులోగా పూర్తి చేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వం సూచించిన నిర్ణీత గడువులోగా పూర్తిచేయుటకు చర్యలు తీసుకుంటున్నట్లు ప్రభుత్వ కార్యదర్శికి వివరించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ కూర్మనాధ్,అసిస్టెంట్ కలెక్టర్ విద్యాధరి,జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, పంచాయతీరాజ్, ఆర్.డబ్ల్యుఎస్ ఆర్అండ్‌బి, ఎస్.ఈ.లు అశోక్‌కుమార్, రంగవరప్రసాద్, గంగాధర్,జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా.పెంచలయ్య,డ్వామా పిడి వెంకట్రావు,సిపిఓ ఎస్.రాజు, మత్స్యశాఖ,పశుసంవర్ధకశాఖ జెడీలు నాగేశ్వరరావు,మహేశ్వరుడు,సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి హనుమాన్‌ప్రసాద్, తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సమస్యలు లేకుండా పనిచేయాలి



**వెంకటాచలం, జూలై06ప్రభాతవార్త** సర్వేపల్లి నియోజకవర్గంలోని 5 మండలాల్లో ప్రజలకు నూటికి నూరు శాతం రెవెన్యూ సమస్యలు లేకుండా అధికారులు చర్యలు చేపట్టాలని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ఆధికారులకు సూచించారు. మండల పరిధిలోని చవటపాళెం, గోలగమూడి గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో మంత్రి కాకాణి పాల్గొన్నారు. ఏ దేశంలో లేని విదంగా గ్రామ సచివాలయం వ్యవస్థ, వాలంటీర్ల వ్యవస్థ ఏర్పాటు చేసి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేస్తున్న ఎకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఒక్కరేనని కాకాణి తెలిపారు. దళారి వ్యవస్థ లేకుండా నేరుగా 1 లక్షా 56 వేల కోట్ల రూపాయిలను ప్రజల ఖాతాలలో జమచేయడం జరిగిందన్నారు. ఇప్పటికే సర్వేపల్లి నియోజకవర్గంలో నెలకు రెండు సార్లు రెవెన్యూ సమస్యలపై అభివృద్ధి కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్,ఆర్డీఓ తహశిల్దార్‌తోపాటు అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్నట్లు సర్వేపల్లిలో పూర్తి స్థాయిలో సమస్యలు లేకుండా చేస్తామన్నారు. గడప గడప కార్యక్రమంలో వచ్చిన అర్జీలను ప్రతి నెల రివ్యూ చేసే కలెక్టర్ పోగ్రాంలో పూర్తి స్థాయిలో పరిష్కరించామన్నారు. జగనన్న సురక్షా కార్యక్రమంలో చదువుకున్న పిల్లలు ప్రవేటు కంపెనీలలో ఉద్యోగాలు చేస్తుండటంతో ఇన్‌కాంటాక్స్ కారణంగా గ్రామాలలో వున్న తల్లితండ్రులకు కోని ్న సంకేతిక సమస్యలు వున్నాయని ఈ కార్యక్రమంలో వారి రేషన్ కార్డు,ఆదార్ కార్డును సపరేట్ చేసి ప్రభుత్వం నుండి వచ్చే పథకాలను తల్లితండ్రులకు అందించే భాద్యత తనది అని కాకాణి తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ వసుమతి, తహశిల్దార్ క్రిష్ణ,యంపీడీఓ వెంకటరమేష్, జిల్లా వైసిపి ఆధికార ప్రతినిధి వెంకటశేషయ్య, మోహన్ నాయుడు,రాగయ్య నాయుడు తదితరులున్నారు.

## కాపు భవన్‌ను సందర్శించిన కలెక్టర్



**నెల్లూరు కార్పొరేషన్,జూలై6,ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని ఇరుకళల పరమేశ్వరి అమ్మవారి ఆలయ సమీపంలో నిర్మించిన కాపు భవన్‌ను జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులతో కలిసి గురువారం సందర్శించారు.ఈ నెల 16న కాపు భవన్‌ను ప్రారంభించనుండగా,ఎక్కడా ఎటువంటి లోటుపాట్లు లేకుండా ప్రారంభోత్సవ ఏర్పాట్లు పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను సూచించారు.అలాగే భవనంలో పలు ఏసీలు,జనరేటర్లు ఏర్పాటు చేయాలని,భవన ప్రాంగణంలో చదును చేసి పార్కింగ్ సౌకర్యం కల్పించాలని కాపు సంఘనేతలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా కలెక్టర్ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేశారు.కాపుభవన్‌కు కేటాయించిన మిగిలిన స్థలం ఆక్రమణకు గురి కాకుండా ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి అధికారులను ఆదేశించారు.కలెక్టర్ వెంట జిల్లా బి.సి సంక్షేమ అధికారి వెంకటయ్య,పబ్లిక్ హెల్త్ ఎస్ఈ సంపత్‌కుమార్,ఈఈ గిరిధర్,ట్రైనీ కలెక్టర్ విద్యాధరి,41వ డివిజన్ కార్పొరేటర్ విజయలక్ష్మి,బలిజ సంఘ నేతలు పండి రమేష్‌కుమార్,సిరి శ్రీనివాస్,భూపతి విజయ,రాఘవ,బొట్టు బాబులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్ష పథకాన్ని ప్రజలు వినియోగించుకోండి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై6, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ఆలోచనలతో ప్రజా సమస్యలను సంతృప్తికర స్థాయిలో పరిష్కారం అందించిన జగనన్న సురక్ష పథకంతో అర్హులందరికీ సంక్షేమం సాధ్యమని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వికాస్‌మర్మత్ తెలిపారు.నగరపాలక సంస్థ పరిధిలోని 3,16,27,42,43 డివిజనుల్లోని మొత్తం 14సచివాలయాల్లో గురువారం ప్రారంభించిన జగనన్న సురక్ష పథకంలో భాగంగా కమిషనర్ పాల్గొని మంజూరు చేసిన టోకన్ల ఆధారంగా లబ్ధిదారులకు 11రకాల సేవలలో వారు కోరుకున్న ధ్రువపత్రాలు మంజూరు చేశారు.అదేవిధంగా జగనన్న సురక్ష శిబిరాలు ఏర్పాటు చేసిన అన్ని కేంద్రాల్లో ఆధార్ సెంటర్,మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి ప్రజలకు అవసరమైన సేవలను అందించామని పేర్కొన్నారు.సచివాలయ శిబిరాలలో ఏర్పాటు చేసిన స్పందన కౌంటర్,హెల్ప్‌డెస్క్,రిజిస్ట్రేషన్ డెస్కుల ద్వారా అన్ని రకాల సేవలను అందిస్తున్నామని కమిషనర్ వెల్లడించారు.జగనన్న సురక్ష క్యాంపుల ద్వారా మొత్తం సేవలను అందిస్తున్నామని,ఇంటిగ్రేటెడ్ సర్టిఫికెట్లు (కుల,నివాస,దృవీకరణ పత్రాలు)ఆదాయ,జనన మరణ ధ్రువీకరణ పత్రాలు,ఆస్థిపన్ను,పేరు మార్పులు,వివాహ ధ్రువీకరణ పత్రాలు,ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లు,ఆధార్ కార్డులో మొబైల్ నంబర్ అప్‌డేట్,కొత్త రేషన్ కార్డు,రేషన్‌కార్డు విభజన,తదితర సేవలను అందిస్తున్నామని కమిషనర్ వివరించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్, స్థానిక డివిజన్ల కార్పొరేటర్లు,వైయస్సార్‌సీపీ నాయకులు,అన్ని విభాగాల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## కరుణామయిలో విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



**రాపూరు, జూలై 06(ప్రభాతవార్త):** మండల కేంద్రమైన రాపూరులోని శ్రీ కరుణామయి విద్యాలయంలో గురువారం పాఠశాల కరస్పాండెంట్ పులిపాటి విజయ భరత్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోని తల్లితండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరుతీస ఒకురావాలని కోరారు. మారుమూల ప్రాంతలలోని పిల్లలకు కార్పోరేట్ స్థాయివిద్యను అందించేందుకు భగవతి కరుణామయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి ఉచితంగా కార్పోరేట్ స్థాయిలో పాఠశాలనునిర్మించి అందులో చదువుకునే విద్యార్థులకు ఉచితంగా చదువుతో పాటు నోటుపుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, స్టడీ మేటిరియల్స్, యూనిపామ్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి విద్యార్థి కష్టపడి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకరయ్య, ఇన్‌చార్జ్ వెంకట రాముడు, ఉపాధ్యాయులు వున్నారు.

## యువగళాన్ని జయప్రదం చేయండి



**అల్లూరు, జూలై 6 (ప్రభాతవార్త):** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు చేపట్టిన యువగళం పాదయాత్ర శుక్రవారం కావలి నియోజకవర్గంలోని అల్లూరు మండలం పైదేరు వద్ద మొదలవుతుందని ఈ కార్యక్రమానికి టిడిపి నాయకులు, అభిమానులు, బాలకృష్ణ అభిమానులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని గూడూరు మాజీ శాసనసభ్యులు పాశం సునీల్‌కుమార్, టిడిపి సీనియర్ నాయకులు బీద గిరిధర్‌లు పిలుపునిచ్చారు. పాదయాత్ర అల్లూరు మండలంలో మొదలై 7వ తేది రాకేష్ ఆసుపత్రి ఎదురుగా నారా లోకేష్ రాత్రికి బస చేస్తారని తెలిపారు. 8వ తేది ఉదయం పాదయాత్ర మొదలై ఇస్కపల్లి మీదుగా వెళ్తుందని తెలిపారు. నారా లోకేష్ పాదయాత్రకు అశేష జనవాహిని హాజరవుతున్నారని తెలిపారు. కావలి నియోజకవర్గంలో యువగళం పాదయాత్రని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు పలగాటి శ్రీనివాసులురెడ్డి, రేబాల శంకర్‌రెడ్డి, బిట్రగుంట వెంకటేశ్వరరెడ్డి, అలగర రమణయ్య, అంబటి రాజేంద్ర, యువగళం పరిశీలకులు పాల్గొన్నారు.

## శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక పాఠశాలలో ఎన్‌సిసి ఎంపికలు



**కావలి రూరల్, జూలై 6 (ప్రభాతవార్త):** ఎన్‌సిసి ఎన్రోల్మెంట్ 10 ఆంధ్ర నావెల్ నెల్లూరు కమాండర్ వినయ్ రామచంద్రన్ ఆదేశాల మేరకు గురువారం కావలి వెంగళరావునగర్‌లోని శ్రీ పొట్టి శ్రీరాములు పురపాలక ఉన్నత పాఠశాలలో 2023 సంవత్సరానికి సంబంధించి ఎన్‌సిసి ఎంపికల ప్రక్రియ జరిగింది. ఈ కార్యక్రమం పివోలు అరుణ్‌కుమార్, వెంకటేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శారీరక పరీక్షలు, పరుగు పందెం నిర్వహించి 53 మంది ఎన్‌సిసి క్యాడెట్స్‌ను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయిని బి.శాంతకుమారి మాట్లాడుతూ విద్యార్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని ఎంపిక కాబడిన క్యాడెట్స్ దేశానికి సేవ చేయాలని తెలిపారు. ఈ ఎంపిక ప్రక్రియలో 8,9 తరగతుల 78 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ఎన్‌సిసి కేర్‌టేకర్ తిప్పారెడ్డి కొండారెడ్డి పర్యవేక్షణలో జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## న్యాయవ్యవస్థకు వన్నెతెస్తున్న న్యాయమూర్తి వాణి



**కావలి, జూలై 6 (ప్రభాతవార్త)** న్యాయవ్యవస్థకు వన్నె తెస్తున్న న్యాయమూర్తి వాణి అని కావలి లోక్‌అదాలత్ సభ్యులు యం.మాలకొండారెడ్డి కొనియాడారు. గురు వారం నెల్లూరులోని లోక్‌అదాలత్ కోర్టులో న్యాయ మూర్తి వాణికి పూలబొకె అందజేసి మాల కొండారెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ప్రజలకు చట్టాల పట్ల అవ గాహన కల్పిస్తూ ఉచిత న్యాయ సహాయం, న్యాయ సలహాలు అందజేస్తున్న న్యాయమూర్తి వాణి అని తెలిపారు. నూతనంగా జిల్లా లోక్‌అదాలత్ న్యాయమూర్తిగా నియమితులైన వాణి న్యాయవ్యవస్థకు మరింత సేవలు అందించాలని ఆయన కోరారు.

## పేద విద్యార్థికి కళాశాల ఫీజు వితరణ చేసిన సాయి ఛారిటబుల్ ట్రస్ట్




**కావలి, జూలై 6 (ప్రభాతవార్త)** కావలి పట్టణంలోని శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకురాలు మాధవి చేస్తున్న సేవలు ప్రశంసనీయమని కావలి ఎంఇవో శ్రీధర్ తెలిపారు. కావలి శ్రీ చైతన్య జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ చదువుతున్న సాయినిఖిల్‌కి శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సహృదయ ఫౌండేషన్ యుఎస్ఎ సహకారంతో మాధవి కళాశాల ఫీజును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఇవో శ్రీధర్ మాట్లాడుతూ ఎక్కడో దూరాన విదేశాలలో వుంటూ జన్మభూమి మీద మమకారంతో ఇలాంటి విద్యార్థులకు సహకారం అందిస్తున్న సహృదయ ఫౌండేషన్ (యుఎస్ఎ) చైర్మన్ బిందు తాడివాక, వారి టీం సభ్యులు వారధిగా వున్న శ్రీ సాయి ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పొన్నగంటి మాధవికి ధన్యవాదాలు తెలిపారు. కొవిడ్ సమయంలో కరోనాకు గురై శ్రీనివాసరావుకు ఒక కాలు తీసివేయడంతో అప్పటి నుంచి ఆ కుటుంబం ఆర్థికంగా దెబ్బతినిందని మాధవి తెలిపారు. పిల్లల చదువులు భారాయని ఈ కుటుంబ పరిస్థితిని సహృదయ ఫౌండేషన్ చైర్మన్ బిందుకు తెలియజేశానని తెలిపారు. వెంటనే కళాశాల ఫీజు ఈ విద్యార్థికి పంపి అదుకోవడం పట్ల ఆమె ప్రశంసించారు. శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రతినిధులు మధుసూదన్‌రావు, సుబ్బయ్య, విశ్రాంత ఓఎన్‌జిసి చీఫ్ ఇంజనీర్ కృష్ణారెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు రఘుకుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మూడు సంవత్సరాల పైబడిన పిల్లలందరూ అంగన్వాడీలకు వెళ్లాలి



**నెల్లూరు కార్పొరేషన్, జూలై6, (ప్రభాతవార్త)** జిల్లాలోని అంగన్వాడీలలోని పిల్లలు హాజరు మెరుగు పడేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ ఐసిడిఎస్ అధికారులను ఆదేశించారు. అంగన్వాడీల ద్వారా జిల్లాలో తల్లీపిల్లలకు అమలవుతున్న పథకాలను ఐసిడిఎస్ అధికారులతో కలెక్టర్ గురువారం సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 3సంవత్సరాలు పైబడిన పిల్లలందరూ అంగన్వాడీలకు క్రమం తప్పకుండా వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే పిల్లలు ఎత్తు, బరువు ప్రతి నెలా సక్రమంగా చూసేలా చర్యలు తీసుకోవాలన్నారు. బరువు తక్కువగా, ఎదుగుదల లేని పిల్లలను, చిన్నపిల్లలను డాక్టర్లకు చూపించాలన్నారు. అలాగే పిల్లలకు అంగన్వా డీలలో అందించే ఆహారం అందించే విధంగా తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలన్నా రు. గర్భవ తులకు, బాలింతలకు, టేక్‌హోమ్ రేషన్ నూరుశాతం అందేవిధంగా చూడాలన్నారు. అంగన్వాడీ వర్కర్లు, ఆయాల పోస్టులు ఖాళీగా ఉన్న వాటి భర్తీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ విద్యాధరి, ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ సౌజన్య, జిల్లాలోని సిడిపిఓలు పాల్గొన్నారు.

## 7న వైఎస్సార్ జయంతి వేడుకలు

**వలేటివారిపాలెం జూలై 6, (ప్రభాతవార్త)** దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ఈ నెల 7వ తేదీన వాడవాడలా ఘనంగా నిర్వహించాలని మండల వైసీపీ మీడియా ప్రతినిధి పరిటాల వీరాస్వామి, జెసీఎస్ కన్వీనర్ అనుమోలు వెంకటేశ్వర్లు మండల వైసీపీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. ఉదయం 8గం॥ ఆయా గ్రామాల్లోని స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూజాకార్యక్రమాలు నిర్వహించి నివాళులు అర్పించాలన్నారు. తదనంతరం ఆయన జ్ఞాపకార్థం స్వీట్లు పంచాలని సూచించారు. ఇందులో బాగంగానే స్థానిక శాసనసభ్యులు మహీధర్‌రెడ్డి పిలుపు మేరకు మండల కేంద్రంలో శుక్రవారం దివంగత వైఎస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ మౌనిక, జెడ్పీటీసీ ఇంటూరి భారతిలు ముఖ్యఅతిథులుగా హాజరవుతారన్నారు. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ వివిధ హోదాల్లో ఉన్న వైసీపీ నేతలు, ప్రజా ప్రతినిధులు వైఎస్సార్ అభిమానులు బారీగా తరలిరావాలని వారు కోరారు.

## బాబు జగజ్జీవన్ రాంకు ఘన నివాళులు



**నెల్లూరు టౌన్, జులై 6 (ప్రభాతవార్త) :** డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతిని పురస్కరిం చుకొని సీమాంధ్ర ఎంఆర్‌పిఎస్, మన ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో గురువారం జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీమాంధ్ర ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పందిటి సుబ్బయ్య, రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఆయన బీహార్‌లో జన్మించారన్నారు. వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి ఎంత గానో కృషి చేశారన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఆయన భవన నిర్మాణాలు చేప ట్టాలని వారు డిమాండ్ చేశారు. ప్రత్యేకించి నెల్లూరు జిల్లాలో గత కొన్నేళ్లుగా బాబు జగజ్జీవన్ రాం భవన నిర్మాణానికి స్థల సేకరణ విషయమై జిల్లా కలెక్టర్లకు విన్నవిస్తున్నప్పటికీ నేటికి కార్యరూపం దాల్చలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బద్దెపూడి రవీంద్ర, కామేశ్వరరావు, తాటిపర్తి రఘు, పల్లాల సునీత తదితరులు పాల్గొన్నారు.

## అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం



**వింజమూరు, జులై5(ప్రభాతవార్త):** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన జగన్న సురక్ష పథకం అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి న్యాయం చేసేందుకు ఈ పథకాన్ని ప్రవే శపెట్టి అమలు చేస్తుందని కావలి ఆర్‌డిఒ శీనానాయక్ పేర్కొన్నారు .గురువారం మండలంలోని గుండెమ డకల గ్రామంలో జరిగిన జగనన్న సురక్ష పథకం కార్యక్రమంలో కావలి ఆర్‌డిఒ శీనానాయక్ పాల్గొని మా ట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హత ప్రామాణికంగా సంక్షేమ పథకాలను అందిస్తుందన్నారు. జగన్న సురక్ష పథకం కార్యక్రమంలో 11రకాల సర్టిఫికేట్లను వాలంటీర్లు, గృహసారథులు ప్రతి గడపకు వెళ్ళి సర్టిఫికేట్లు అవసరమైన వారికి వివరాలు సేకరించి ఉచితంగా సర్టిఫికేట్లను అందిస్తున్నారన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. నవరత్నాలను వందశాతం అమలు చేయాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమన్నారు. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించి అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో తహసిల్దార్ చొప్పా రవీంద్రబాబు , ఎంపిడిఒ రాజేష్, స్థానిక సర్పంచ్ చీదర్ల పుల్లయ్య, జడ్పీటిసి సభ్యులు గణపం బాల కృష్ణారెడ్డి, గుండెమడకల డిజిటల్ అసిస్టెంట్ అబ్దుల్ నబీ, తదితరులు పాల్గొన్నారు.

## జగనన్న సురక్షతో ప్రజా సమస్యలు పరిష్కారం



**సైదాపురం జులై 6 (ప్రభాతవార్త)** జగనన్న సురక్ష సర్వే ద్వారా ప్రజా సమస్యలు వెంటనే పరిష్కారం అవుతాయని తహసిల్దారు ఎం శ్రీనివాసులు తెలిపారు. మండల పరిదిలోని దేవర వేమూరు సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష సర్వే క్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జగనన న్న సురక్ష సర్వే ద్వారా ప్రజలను సందర్శించి వారికి అవసరమైన సేవలకు సంబందించిన అభ్యర్దనను రిజిష్టర్ చేసుకున్న వారికి ఉచితంగా సర్టిఫి కేట్లు రేషన్‌కార్డులు ప్రజా ప్రతినిధుల సమక్షంలో పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకట రమణమ్మ, వైసిపి నాయకులు కలిచేటి రాధాకృష్ణారెడ్డి, పెన్నా మస్తానరెడ్డి, సిహెచ్ పద్మ, తోట విజయ్‌కుమార్, కలిచేటి ప్రభాకర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పెంచల నరసయ్య, ఏసురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 20మంది దివ్యాంగులకు రూ.24లక్షలు స్కూటీలు



**వలేటివారిపాలెం జూలై 6, (ప్రభాతవార్త)** కందుకూరు నియోజకవర్గంలో రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి చొరవతో 20మంది దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నిండాయి. వలేటివారి పాలెం ,గుడ్లూరు, కందుకూరు, లింగసముద్రం, ఉలవపాడు మండలాల్లోని 20మంది దివ్యాంగులకు ఒక్కొక్కరికి రూ.1.2లక్షలు చొప్పున రూ.24లక్షలు విలువచేసే మూడు చక్రాల మోటారు వాహనాలను ఉచితంగా అందచేశారు. ఇటీవల ప్రభుత్వం అర్హులైన దివ్యాంగులకు నియోజక వర్గానికి 10మందికి మూడు చక్రాల మోటారు వాహనాలను ఉచితంగా అందచేయాలని నిర్ణయించింది. ఇందులో బాగంగానే రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలకు ఒక్కొక్క నియోజకవర్గానికి 10 చొప్పున 1750 వాహనాలను ఆయా జిల్లా కేంద్రాలకు అందచేసింది. నిబంధనల మేరకు అర్హులైన దివ్యాంగులకు ఆ.ప్ర. విభిన్న ప్రతిభావంతులు మరియు వయో:వృద్దుల సహాయ సంస్థ ఆధ్వర్యంలో ఆయా నియోజకవర్గాల శాసనసభ్యుల నేతృత్వంలో అందచేస్తుంది. అయితే ఈ అవకాశాన్ని కందుకూరు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి తన నియోజకవర్గానికి చక్కగా వినియోగించుకున్నారు. ఎక్కువ మందికి లబ్దిచేకూర్చాలంటే చేపట్టాల్సిన చర్యలను ఆరా తీశారు. తన పలుకుబడిని ఉపయోగించారు. తన జిల్లా, రాష్ట్రస్థాయి అధికారులతో చర్చించారు. సమస్యను వివరించారు. అధికారులును మెప్పించారు. ఒప్పించారు. రూ.12లక్షల విలువైన మరో 10వాహనాలను అదనంగా రాబట్టగలిగారు. తొలివిడతలో ఈనెల 26న కందుకూరులోఎమ్మెల్యే అందచేశారు. తాజాగా గురువారం మరో 10మందికి ఎంపీడీవో కార్యాలయంలో ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డితోపాటు ఎంపీపీ ఇంటూరి సుశీల, జెడ్పీటీసీ తొట్టెంపూడి అనసూయమ్మల చేతుల మీదుగా లబ్దిదారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు ఇంటూరి మాధవరావు, తొట్టెంపూడి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు. దీంతో రాష్ట్రంలో ఎక్కడా లేనివిధంగా నియోజక వర్గంలో 20మందికి లబ్దిచేకూరింది. దీంతో లబ్దిదారుల ఆనందానికి అవధుల్లేవు. ఎమ్మెల్యేకు వారంతా కృతజ్ఞతలు చెప్పునా న్రు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ దివ్యాంగులు ప్రభుత్వపథకాలు అందించెందుకు కృషిచేస్తానన్నారు. ఎంపీడీవో విజయశేఖర్ మాట్లాడుతూ దివా ్యంగుల సంక్షేమము పట్ల ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి శక్తియుక్తులతోపాటు తన సొంతనిధులను సైతం వెచ్చిస్తున్నట్లు తెలిపారు. జిల్లా కార్యాలయం నెల్లూరు నుంచి కందుకూరుకి వాహనాలును తరలించి లబ్దిదారులకు అందించడానికి తొలి మలి విడతలలో రవాణా చార్జీలుగా సుమారు రూ.30వేలను ఎమ్మెల్యే తన స్వంత నిధులునుండి వెచ్చించినట్లు తెలిపారు. ఇందులో బాగంగానే ఇటీవల దివ్యాంగుల ఉపకరణాల అసెసెమెంటు క్యాంపు నిర్వహణకు సైతం అయిన ఖర్చులును సైతం ఎమ్మెల్యే భరించడం ఆయన దాతృత్వానికి నిదర్శనమన్నారు.

## తక్షణ పరిష్కారం కోసమే జగనన్న సురక్ష

**కొండాపురం, జులై 6 (ప్రభాతవార్త)** పేద ప్రజల సమస్యల తక్షణ పరిష్కారం కోసమే జగనన్న సురక్ష కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుందని తహశీల్దార్ హుస్సేన్, ఎంపిడివో బ్రహ్మయ్యలు తెలిపారు. గురు వారం మండలంలోని కొమ్మి గ్రామ సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు పేద వారికి అందించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ద్వారా ఎప్పటి నుండో పెండింగ్‌లో వున్న ధృవపత్రాలు అందించేందుకు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యారవ అంకమ్మ, వైస్ ఎంపిపి బండ్లమూడి నాగేంద్రమ్మ, వైసిపి నాయకులు ఎడ్లపల్లి వెంకట రమణయ్య, వెంకట సుబ్బయ్య, మాల్యాద్రి, మాధవయ్య, పంచాయతీ కార్యదర్శులు ప్రవీణ్, ప్రదీప్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ జిలానిబాషా, పలు శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మేనిపెస్టులో 99 శాతం హామిలు నెరవేర్చిన సిఎం జగన్



**సంగం జులై 6 (ప్రభాతవార్త)** మేనిపెస్టులో 99 శాతం హామిలు నెరవేర్చిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఆత ్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి ప్రశంసించారు. మండలకేంద్రమైన సంగంలో గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు జిల్లాలో కొందరు పాదయాత్రలు చేస్తు మోసపు మాటలు చెబుతున్నారని అవ్వన్ని ప్రజలు నమ్మొదని అన్నారు. గతం ప్రభుత ్వంలో జరిగిన అభివృద్ది గురించి చెప్పాలని అన్నారు. సంగంలో పూర్తిగా సర్వే చేయించి ఏడిఎప్ నిధులతో పూర్తి స్థాయిలో అభివృద్ది చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో బాగంగా ఆయన ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి రావుల లక్ష్మీ, మండల పార్టీ కన్వీనర్ పులగం శంకర్‌రెడ్డి, వైసిపి నాయకులు కంతాబత్తిన రఘునాదరెడ్డి, కర్నాటి రవీంద్రరెడ్డి, ఆనం ప్రసాద్‌రెడ్డి, మానికల చందు పలువురు వైసిపినాయకులు పాల్గొన్నారు.

## 6కోట్ల వ్యాపార లావాదేవీలతో సెంట్రల్‌బ్యాంక్ సేవలు



**వింజమూరు, జులై 6(ప్రభాతవార్త):** వింజమూరులోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం 6కోట్ల రూపాయల లావాదేవీలతో అభివృద్ధి దిశగా పనిచేస్తుందని జిల్లా సహకార శాఖ అధికారిణి డి.సుధాభారతి పేర్కొన్నారు. గురువారం పిఎసిఎస్‌ను సందర్శించారు. పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తమ సంఘం ద్వారా స్వల్పకాలిక రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, రైతు వికాసపత్రంపై రుణా లు, గృహనిర్మాణం, భూముల తనఖా, బంగారు ఆభరణాలు , కిసాన్ చక్ర రుణాలు అందిస్తున్నామన్నారు. వ్యవసాయానికి బ ంగారు ఆభరణాలపై రుణం కూడా మంజూరుచేస్తారన్నారు. వ్యవసాయేతర పనులకు బం గారు ఆభరణాలపై రుణసౌకర్యం ఉందన్నారు పట్టణ ప్రాంతాల్లో గృహాల తనఖా , నిర్మాణం కొరకు రుణాలు , స్థిరాస్థి తాకట్టుపై రుణాలు , చిరువ్యాపారులకు రుణాలు, జెఎల్‌జిరుణాలు , గ్రామీణప్రాంతాల్లో గృహాల తనఖా రుణాలు, ఉద్యోగులకు పర్సనల్ లోన్స్, స్వయం సహాయ బృందాలకు రుణాలు అందజే స్తా మన్నారు. మొబైల్ బ్యాంకింగ్ సేవలను అందిస్తున్నారన్నారు. రైతులు పొందిన రుణాలను సకాలంలో చె ల్లించి సంఘ అభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. సిబ్బంది డిపాజిట్లును వేగంగా చేయించాలన్నారు. చెల్లించని రుణాలు 2కోట్ల రూపాయల వరకు ఉన్నాయని వాటిని త్వరగా వసూలు చేయాలని ఆమె కోరారు . ధాన్యం కొనుగోలు ద్వారా సంఘంకు ఆదాయం పెరుగుతుందన్నారు. కుదుముల దిన్నెపాళెంకు సొసైటీ ద్వారా అందించిన గోడౌన్‌లను పరిశీలించారు. ఈకార్యక్రమంలో సిఇఒ రమణయ్య, కుదుముల దిన్నెపాడు సిఇఒ ఖాజారంతుల్లా తదితరులు పాల్గొన్నారు .

## కాకాణి నోరు అదుపులో పెట్టుకో; బొల్లినేని



**కలిగిరి, జూలై6, (ప్రభాతవార్త);** వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధనరెడ్డి నోటికి హద్దూ అదుపులేకుండా తెలుగుదేశం నేతల్ని తిడుతున్నారని నోరు అదుపులో పెట్టుకోవాలని ఉదయగిరి టిడిపి ఇన్చార్జీ బొల్లినేని వెంకట రామారావు తెలిపారు. గురువారం కలిగిరిలోని బొల్లినేని క్యాంప్‌కార్యాలయంలో విలేఖర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బొల్లినేని మాట్లాడుతూ బుదవారం ఉదయగిరిలో వైసిపి నాయకులు సబను ఏర్పాటు చేసుకొని మేకపాటి రాజగోపాలరెడ్డిని వైసిపి ఇన్చార్జీగా పరిచయ కార్యక్రమం చేపట్టారన్నారు. ఆ కార్యక్రమంలో వ్యవసాయమంత్రి తెలుగుదేశం నేతలైన చంద్రబాబు నాయుడు, లోకేష్‌బాబు, అచ్చం నాయుడు తదితరులపై నోటికి వచ్చనట్లు మాట్లాడారన్నారు. యువనాయకుడైన లేరేష్‌బాబు యువగళం పాదయాత్ర జిల్లాలో వారం రోజులుగా ఒక పండుగలా జరుగుతుండడంతో వైసిపి నేతలకు గుబులు పుట్టిందన్నారు. లోకేష్‌బాబు పాదయాత్రకు జనం అధిక సంఖ్యలో రావడంతో కాకాణి నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. వ్యవసాయమంత్రిగా ఉన్న కాకాణి రైతులకుఎప్పుడూ న్యాయం చేసిందిలేదన్నారు. ఇక ఉదయగిరి అబివృద్ది మేకపాటితోనే సాధ్యమని కాకాణి చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నా రు.40 సంవత్సరాల మేకపాటి వారిపాలనలో ఒక్క కాలేజీతప్ప వారు ప్రజలకు చేసిందే మీ లేదన్నారు. ఉదయగిరి నియోజకవర్గంలో అభివృద్ది జరిగిందంటేఒక్క తెలుగుదేశం పాలనలోనే అన్నారు. ఉ దయగిరిలో వైసిపి పరిచయ కార్యక్రమం ఒక ప్రభుత్వ కార్యక్రమంలా జరిగిదన్నారు. ఈ కారక్రమానికి వైసిపి నేతలు ప్రజల్ని బస్సుల్లో తరలించి ఇది ప్రభుత్వ కార్యక్రమంలా వాడుకున్నార న్నా రు. తెలుగుదేశం కార్యక్రమాలకు ఆర్టీసీ బస్సుల్ని అద్దెకు అడిగితే కుదరన్న అధికారులు వైసిపి సభలకు ఎలా అనుమతి ఇస్తార న్నా రు. ఉదయగిరిలో వైసిపి పాడికట్టే పరిస్తితి ఉందన్నారు. రాబోయే రోజుల్లో ప్రజలు వైసిపికి బుద్ది చెప్పడం ఖాయ మన్నారు. అదేవిదంగా ఈ ప్రాతంలోమేకపాటి బందువైన శేషారెడ్డి అనే వ్యక్తి ఏరియా కోఆర్డినేటర్‌గా ఉన్నా వైసిపి కార్యకర్తలా పనిచేస్తూ తెలుగుదేశం నాయకుల్ని కార్యకర్తల్ని ఇబ్బది పెడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే శేషారెడ్డిపై చర్యలు తప్పవన్నారు. ఉదయగిరి అభివృద్ది మేకపాటితోనే అని కాకాణి మాట్లాడుతున్నారని వారు చేసిందల్లా కాలేజీ కట్టడమేతప్ప వారు చేసిన అభివృద్ది ఏమిలేదన్నారు. టిడిపి అధికారంలో ఉన్న2014నుండి 2019వరకు ఉదయగిరి అబివృద్ది చెందిందన్నారు. నియోజకవర్గానికిరెండు నేషనల్ హైవేలు తీసుకొచ్చామన్నారు. చింతలదేవికి జాతీయ స్థాయిలో కామదేనువు ప్రాజెక్టు తెచ్చామన్నారు. 1000 చెక్‌డ్యాంలు, 28000ల బాత్‌రూంలు, 4687 కాలనీలు, క్రిష్ణదేవరాయులు కాలంనాటి 670చెరువుల మరమ్మత్తులు, ఉదయగిరి, వింజమూరు ఆసుపత్రులు, 500కిలోమీటర్ల లింకురోడ్లు ఇలా చెప్పుకుటూ బోతే అబివృద్ది జరిగిందంతో టిడిపి పాలనలోనే అని కాకాణి గుర్తు పెట్టుకోవాలన్నారు. అంతేతప్ప మేకపాటి కుటుభం ఉదయగిరిఅభివృద్దికి చేసిందేమి లేదన్నారు. ఉత్తరక్వా, కావలి కాలువ వెడల్పు పెంచి 1000 క్యూసిక్కులనీరు అందించిన ఘనత ఒక్క తెలుగుదేవంతోనే సాధ్యమన్నారు. అబివృద్ది తెలుగుదేశంతోనే సాధ్యమని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కలిగిరి మండల పార్టీ అద్యక్షులు బిజ్జం క్రిష్ణారెడ్డి, సిహెచ్ సుబ్బారెడ్డి, రైతునరేంద్ర, చాగంటి జైరామిరెడ్డి, పేరేచర్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం తగదు



**నెల్లూరు కార్పొరేషన్, జూలై6, (ప్రభాతవార్త)** నెల్లూరు నగరపాలక సంస్థలో పనిచేయుచున్న మున్సి పల్ కార్మి కుల సమస్యలపై నిర్లక్ష్యం తగదని, అలాగే కార్మికుల సమస్యలపై నిర్లక్ష్యం తగదని, అలాగే కార్మికుల పీఎ ఫ్, ఈఎస్ఐ బెనిఫిట్స్ అందుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సిపిఎం నెల్లూరు నగర, రూరల్, కార్యదర్శులు కత్తి శ్రీనివాసులు, బత్తల కృష్ణయ్య, సిఐటి యు రూరల్ అధ్యక్ష కార్యదర్శులు కొండా ప్రసా ద్, కిన్నెర కుమార్ సంయుక్తంగా పేర్కొన్నారు. గురువారం అన్ని విభాగాల్లో పనిచేయుచున్న కార్మికుల సమ స్యలు తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపి మున్సి పల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో నగర మేయర్ పొట్లూరి ఇనాయతుల్లాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సి పల్ వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో 40సంవత్సరాలు పై నుండి పనిచేస్తున్న కార్మికుల వివిధ రకాల సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికులకు ఇవ్వాల్సి న వారంతపు సెలవులు క్యాజువల్ లీవులు, పండుగ సెలవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగర పాలక సంస్థ పరిధిలో పరిష్కరించాల్సి న సమస్యలుతక్షణమే పరిష్కరించాలని లేనిపక్షంలో జూలై 20వ తేదీ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు డివైఎఫ్ఐ నెల్లూరు నగర కార్యదర్శి కత్తి పద్మ, మున్సి పల్ వర్కర్స్ యూనియన్ నాయకులు అశోక్, దేశమూర్తి, ఆనంద్, కృష్ణ, కిరణ్, మారుతి, లోకేష్ , శ్రీనివాసులు, సుజా తమ్మ, వజ్రమ్మ, చంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని కమిషనర్ ఆదేశం



**నెల్లూరు కార్పొరేషన్, జూలై6, (ప్రభాతవార్త)** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని శెట్టి గుంటరోడ్డు ప్రాంతానికి చెందిన మద్ది నేని కామాక్షయ్యకు ఆగిపోయిన పెన్షన్ వెంటనే పునరుద్ధరించే చర్యలు తీసుకోవాలని కమి షనర్ వికాస్ మర్మత్ అధికారులను ఆదేశిం చారు. తనకు వస్తున్న దివ్యాంగుల పెన్షన్ కొన్ని కారణాల వల్ల ఇటీవల నిలిచిపోయిం దంటూ కామాక్షయ్య గురువారం కార్పొరే షన్ కార్యాలయంలో కమిషనర్‌ను కలిసి వినతిపత్రాన్ని అందించారు. తక్షణమే స్పందించిన కమిషనర్ కామాక్షయ్యకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలను పరిశీలించారు. విచారణ అధికారులను నియమించి పూర్తిస్థాయిలో విచారణ జరపాలని, త్వరితగతిన పెన్షన్ పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు.

## మైనింగ్ లీజు ప్రతిపాదనను విరమించుకోవాలి




**సైదాపురం జులై 6 (ప్రభాతవార్త)** మండలంలోని తురిమెర్ల గ్రామంలో సర్వేనెంబర్ 447,459 లో ఉన్న భూములను అధికారులు మైనింగ్ లీజులకు కేటాయించారనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని గ్రామస్తులు సాగుదారులు గురువారం తహసిల్దారు శ్రీనివాసులుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు విలేఖర్లతో మాట్లాడుతు మేము ఎన్నో సంవత్సరాలుగా భూమి అనుభవ దారులుగా ఉంటు ఆప్రాంతంలో పైరులు ,మిర పకాయలు, నిమ్మచెట్లు సాగు చేసుకుంటు జీవిస్తున్నామని తెలిపారు. అయితే ఉన్నట్టుండి రెవిన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో ఉన్న రైతుల గోడును పట్టించుకోకుండా సర్వేలు నిర్వహించి భీడుభూములుగా చూపించి ప్రవేటు వ్యక్తులకు మైనింగ్ చేసేందుకు అనుమతులు ఇస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. మేము అనేక సంవత్సరాలుగా ఆ భూములను ఆదారం చేసుకొని జీవిస్తుంటే మైనింగ్ నిర్వహించేందుకు కొంతమంది ప్రవేటు వ్యక్తులకు తలొగ్గి రెవిన్యూ ,మైనింగ్ శాఖ అధికారులు ఈ ప్రాంతాన్ని మైనింగ్‌కి కేటాయించడాన్ని అన్యాయమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సాగు చేసుకుంటున్న భూములకు ఎన్‌ఓసి మంజూరు చేయాలని తహసిల్దారును కోరారు. అయితే ఈ ప్రాంతంలో కనిజ సంపద మెండుగా ఉండడంతో మైనింగ్ మాపీయా అధికారులతో కుమ్మకై ఈ భూములను వారికి కట్టబెట్టేందుకు అదికారులు ప్రయత్నిస్తున్నారని ప్రజలలో గట్టిగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## విశ్వనాధరావుపేట ఉన్నత పాఠశాలకు వచ్చే ఆర్టీసి సర్వీసు బోగోలు దళితవాడ వరకు



**బిట్రగుంట, జులై 6 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఏర్పాటు చేసిన ఆర్టీసి సర్వీసు రూట్‌మ్యాప్‌ను గురువారం కావలి ఆర్టీసి డిపో మేనేజర్ రాపూరు శ్రీని వాసులు, ఉదయగిరి ఆర్టీసి డిపో అసిస్టెంట్ మేనేజర్ రామకృష్ణలు తనిఖీ చేశారు. విశ్వనాధరావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విచ్చేసి వారు ప్రధానోపాధ్యాయులు రవీంద్రనాధ్‌ఠాగూర్‌తో బస్సు రూట్ మ్యాప్‌పై చర్చించారు. ఈ సందర్భంగా రూట్‌మ్యాప్ ప్రకారం తెల్లగుంట, ఉమామహేశ్వరపురం, అల్లిమడుగు, కప్పరాళ్లతిప్ప, రామస్వామిపాలెంతో పాటు బోగోలు దళితవాడ వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేయడంతో వారు అంగీకరించారు. గతంలో నాగులవరం, చెంచులక్ష్మీపురం గ్రామాలకు కూడా ఈ బస్సు వెళ్లాల్సి వున్నందున బోగోలు 144 రైల్వే గేటు వద్ద ఆలస్యం కావడంతో ఆ రెండు గ్రామాలకు నిలుపుదల చేశారు. బోగోలు దళితవాడకు ఆర్టీసి సర్వీసు పొడిగించడం పట్ల జైభీమ్ అంబేద్కర్ సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల రవిచంద్ర ఆర్టీసి అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## వైఎస్‌ఆర్‌టిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా సుదర్శన్ ఎంపిక

**కావలి రూరల్, జులై 6 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలంలో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా పనిచేస్తున్న యం.సుదర్శన్‌ను వైఎస్‌ఆర్‌టిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా రాష్ట్ర వైఎస్‌ఆర్‌టిఎఫ్ ఏకగ్రీవంగా ఎంపిక చేసింది. ఈ సందర్భంగా కావలి,కావలి మండల వైఎస్‌ఆర్‌టిఎఫ్ నాయకులు,టీచర్లు, అభిమానులు, సన్నిహితులు, శ్రేయోభిలాషులు తదితరులు అభినందనలు తెలియజేశారు. అనంతరం సుదర్శన్ మాట్లాడుతూ వైఎస్‌ఆర్‌టిఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎంపిక చేసిన రాష్ట్ర నాయకులకు, సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. అందరి సహాయ సహకారాలతో వైఎస్‌ఆర్‌టిఎఫ్ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## ముఖ్యమంత్రి మేదస్సు నుంచి వచ్చిన మరో కొత్త పథకం జగనన్న సురక్ష

**కోవూరు, జూలై 6 ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ పథకాలు అర్హత కలిగిన వారందరికీ వారి ముంగిటికే అందించేలా ఇప్పటికే ఎన్నో వినూత్న పథకాలను ప్రవేశపెట్టడం జరిగిందని రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి సభ్యులు డి. నిరంజన్‌బాబురెడ్డి అన్నారు. కోవూరు మండలం లేగుంట పాడు గ్రామ పంచాయతీలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ లబ్ది చేకూర్చాలనే గొప్ప లక్ష్యంతో జగనన్న సురక్ష కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. ఈ కార్యక్రమం ద్వారా 16 రకాల పౌర సేవలు ప్రజల ముంగిటికే వచ్చాయన్నారు. ఇటువంటి వినూత్న పథకాలు ప్రవేశపెట్టడం ద్వారా రాష్ట్ర చరిత్రలో ముఖ్యమంత్రి పేరు సువర్ణ అక్షరాలతో నిలిచిపోతుందన్నారు. ఇటువంటి పథకం వస్తుందని ఎవరూ ఊహించలేదని, ఇదొక అద్భుత కార్యక్రమం అని కొనియాడారు. ఏఎంసీ ఛైర్మన్ రాధాకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఇటువంటి వివిధ రకాల సర్టిఫికేట్ల కోసం లబ్దిదారులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లు అరిగేలా తిరగాల్సిన అవసరం లేదన్నారు. సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ఇప్పటికే ప్రజల ముంగిటికే ప్రభుత్వ పథకాలు లభించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఇటువంటి మంచి కార్యక్రమాన్ని రూపొందించిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీహరి ఈ పథకం యొక్క పూర్తి వివరాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు పార్వతి, జడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శ్రీనివాసులురెడ్డి, మహిళా బ్యాంక్ సీఈవో ప్రసాద్‌రెడ్డి, సచివాలయాల కన్వీనర్ కె. ప్రసాద్, గ్రామ రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి అశోక్‌కుమార్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహ సారథులు, సచివాలయ కన్వీనర్లు ఉన్నారు.

## గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి డీఈకి ఘన సన్మానం



**కోవూరు, జూలై 6 ప్రభాతవార్త :** హౌసింగ్ కార్పొరేషన్ 45వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బుధవారం విజయవాడలో గృహ నిర్మాణ శాఖ జేఎండీ ఎం. శివప్రసాద్ చేతులమీదుగా జిల్లా స్థాయి ఉత్తమ ప్రశంసా అవార్డు పొందిన కోవూరు గృహ నిర్మాణ శాఖ ఇన్‌చార్జి డీఈ దయాకర్‌ను గురువారం కోవూరులోని గృహ నిర్మాణ శాఖ డీఈ కార్యాలయంలో కోవూరు గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్లు ఇతర సిబ్బంది ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. జిల్లా స్థాయిలో జేఎండీ చేతుల మీదుగా ఉత్తమ ప్రశంసా అవార్డును తమ డీఈ పొందడం తమకెంతో గర్వకారణంగా ఉందని ఏఈ మాధవయ్య ఈ సందర్భంగా తెలిపారు.

## కుక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, జూలై 6 ప్రభాతవార్త :** కుక్కలను పెంచుకునే యాజమానులు వాటి ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కోవూరు పశు సంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమౌర్య తెలిపారు. కోవూరులోని శాంతినగర్‌లో ఉన్న పశువైద్యశాల ప్రాంగణంలో గురువారం ప్రపంచ జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని కుక్కలకు ఉచిత రాబిస్ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ర్యాబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేసుకోవడం వలన ఎంతో ఉపయోగకరమన్నారు. ఇప్పటికే పంచాయతీ రాజ్ శాఖ ఆధ్వర్యంలో వీధి కుక్కలకు కూడా ఈ ర్యాబిస్ వ్యాధి నిరోధక టీకాలను ఇటీవల కాలంలో వేయడం జరిగిందన్నారు. వెటర్నరీ ఏవో సజ్జాద్, పశు గ్రామ సహాయకులు, సిబ్బంది ఉన్నారు.

## పొగాకు ఉత్పత్తులతో అనర్థాలు

**నెల్లూరు జూలై 6, ప్రభాతవార్త-వైద్యం** చుట్ట, బీడి, సిగరెట్టులాంటి పొగాకు ఉత్పత్తుల వాడకం అనారోగ్యాలకు మూల హేతువని మెడికల్ అధికారి డాక్టర్ వి సుధామనశ్విని పేర్కొన్నారు. గురవారం భక్తవత్సలనగర్‌లో ఉన్న అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద పొగాకు వ్యతిరేక దినోత్సవం-2023, సందర్భంగా 2నెలలపాటు పొగాకు వ్యతిరేక మహోత్సవాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తునట్లు, అందులో భాగంగా మెడికల్ అధికారి సుధామనశ్విని ఆధ్యర్యంలో కోట్ప ఎన్‌ఫోర్స్‌మెంటు డ్రైవ్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పొగాకు వినియోగం వల్ల ఎన్నో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని, ఇందులో ప్రధానంగా క్యాన్సర్ వ్యాది ఒకటన్నారు. బహిరంగ ప్రదేశాల్లో పొగత్రాగడం నిషేదమన్నారు. విద్యాసంస్థల ప్రాంగణాల్లో పొగాకు ఉత్పత్తులను నిషేదించాలని, 18ఏళ్ళలోపు పిల్లలకు ఎటువంటి పొగాకు ఉత్పత్తులను అమ్మకూడదని, ఒకవేళ అమ్మినవారికి జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌టిసిపి సోషల్ వర్కర్ ఎం హసిని, సూపర్‌వైజర్ జి వెంకటేశ్వర్లు, ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రణతి, ఏఎస్‌ఐ అబ్రహం, పీసీ జయంత్, యుహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

## సైదాపురంకి 108 కొత్త వాహనం మంజూరు



**సైదాపురం జులై 6 ప్రభాతవార్త** సైదాపురం మండలానికి రాష్ట్ర ప్రభుత్వం 108 కొత్త వాహనం మంజూరు చేసింది.గతంలో ఉన్న వాహనం తరచుగా మరమ్మత్తులు గురై కాలం చెల్లడంతో ప్రభుత్వం కొత్తవాహనం మంజూరు చేసింది.ఈ సందర్భంగా నూతన వాహనాన్ని108 సిబ్బంది గురువారం పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఈఎంటిఎస్ అశోక్,సంధ్య,108 సిబ్బంది సామద్, రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల బహిరంగ వేలం ఈ నెల 10న

**కోవూరు, జూలై 6 ప్రభాతవార్త :** కోవూరులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంటు బ్యూరో కార్యాలయ ప్రాంగణంలో ఈ నెల 10వ తేది సోమవారం గతంలో దాడుల్లో పట్టుబడిన 2 మోటార్ సైకిళ్లు, ఒక మహీంద్ర బొలేరో పికప్ వ్యాన్‌ను జిల్లా ఎస్ఈబీ అధికారుల ఆదేశాల మేరకు బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్ఈబీ సీఐ ఆర్. నరహరి తెలిపారు. కోవూరులోని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఈ బహిరంగ వేలంపాటలో పాల్గొనేవారు ఆధార్ కార్డు, పాన్‌కార్డు కలిగి ఉండాలన్నారు. అదేవిధంగా వేలంపాటలో పాల్గొనదలచిన వారు ప్రభుత్వం నిర్ణయించిన ధరలో 10 శాతం దరావత్తు సొమ్మును ముందుగా చెల్లించాలన్నారు. వేలంపాటలో పాల్గొని హెచ్చుధరకు వాహనం దక్కించుకున్న వారు పాడిన మొత్తానికి చలానా కట్టి వాహనం స్వాధీనం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ ఖజానాకు తగినంత ధర రాకపోయినట్లు అయితే వేలంపాట రద్దు చేయుటకు, వాయిదా వేయుటకు ఆక్షన్ అథారిటీకి పూర్తి అధికారం ఉందన్నారు.

## జగజ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయం



**నెల్లూరు జూలై 6, ప్రభాతవార్త-వైద్యం** అణగారిన వర్గాల ప్రజలకు బాబు జగజ్జీవన్‌రామ్ చేసిన సేవలు చిరస్మరణీయమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, పనబాక భూలక్ష్మి, జిల్లా అధికార ప్రతినిధి పఠాన్ సాబిర్‌ఖాన్‌లు కొనియాడారు. గురువారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో బాబు జగజ్జీవన్‌రామ్ 37వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కృష్ణ, సాబిర్‌ఖాన్లు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ఉపప్రధాని బాబుజగజ్జీవన్‌రామ్ బీహార్‌లోని వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన స్వతంత్ర సమరయోధుడు, గొప్ప సంఘ సంస్కర్త 40ఏళ్ళపాటు భారత పార్లమెంటులో వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే, కాకుండా ఉపప్రధానిగా కూడా వ్యవహరించారన్నారు. నేటి యువతకు ఆదర్శం జగజ్జీవన్‌రామ్ అని అన్నారు. భావితరాల భవిష్యత్తు కోసం ఆయన అడుగుజాడల్లో నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఆయన ఆశయాలను టీడీపీ ముందుకు తీసుకెళ్తోందని అనడంలో ఎంతమాత్రం అతిశయోక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో వరదరాజుల రమేష్, నెల్లూరు పార్లమెంటు ఎస్సీ సెల్ కార్యదర్శి పలిగల పెంచలయ్య, రూరల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మహేంద్రబాబు, చల్లా భాస్కర్, జంగం సుబ్బన్న కటారి వెంకటరమణ చిన్ని వెంకటశేషు, బాలకృష్ణయాదవ్, శేఖర్‌నాయుడు, రమణయ్యనాయుడు, సుబ్రమణ్యం, ఆంజనేయులు, సిసింద్రీ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగజ్జీవన్‌రామ్ సేవలు నిరుపమానం



**కావలి, జులై 6 ప్రభాతవార్త** డాక్టర్ బాబు జగజ్జీవన్‌రామ్ సేవలు నిరుపమానమని వైసిపి నేతలు తెలిపారు. కావలి పట్టణంలోని జాతీయ రహదారిపై వున్న జగజ్జీవన్‌రామ్ విగ్రహానికి గురువారం పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి ఎంతగానో పాటుపడ్డారని వైసిపి నేతలు తెలిపారు. ఉపప్రధానిగా ఆయన ఈ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కు మార్‌రెడ్డి ఆదేశాల మేరకు జగజ్జీవన్‌రామ్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నేతలు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, పందిటి కామరాజు, కేతిరెడ్డి బాలకృష్ణారెడ్డి, కనమర్లపూడి వెంకట నారాయణ, షాహుల్ హమీద్, నాగేశ్వరమ్మ, కుందుర్తి సోదరులు, కృష్ణారెడ్డి, తిరివీధి ప్రసాద్, గుర్రం వెంకటేశ్వర్లు(జివి), పరుసు మాల్యాద్రి, నాగాచారి, వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి వైద్యం కార్యక్రమం



**ఉలవపాడు,జూలై6,ప్రభాతవార్త** వైయస్సార్ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ఇంటింటికి వైద్యంలో భా గంగా ఉలవపాడు సచివాలయం1 లో 104వాహనం ద్వారా వైద్యం అందించడం జరిగింది.ఈ క్యాంప్‌నం దు బి.పి,షుగర్,దీర్ఘకాలిక వ్యా ధులకు సంబంధించి పరీక్షించి వారిని నెలకు సరిపడా మందులు ఇవ్వడం జరిగింది.అలాగే గర్భవతులను పరీక్షించి వారికి ఆరోగ్య సూత్రాలు, రక్తహీనత కలిగినటువంటి వారిని ఐరన్ ఫోలిక్ యాసిడ్ ట్యాబ్లెట్లు ఇవ్వడం జరిగింది.అలాగే క్యాంపు వద్దకు రాలేనటువంటి రోగులకు వారి ఇంటి వద్దకే వెళ్లి ఆరోగ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కరేడు వైద్యాధికారి టి.రమ్యజ్యోతి,హెల్త్ సూపర్వైజర్ ఏడుకొండలు,ఎంఎల్‌హెచ్‌పి దివ్యత,సచివాలయం ఏఎన్‌ఎం పద్మ,అల్తాఫ్ అహ్మద్,ఆశా కార్యకర్తలు,మండల కోఆప్షన్ నెంబర్ ఖాదర్‌భాషా పాల్గొన్నారు.

## సోమశిలలో జగనన్న సురక్ష



**అనంతసాగరం,జులై5ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం సోమశిల సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమానికి మండలాధ్యక్షురాలు పెయ్యల సంపూర్ణ, మండల అభివృద్ధి అధికారి ఎ.మధుసూధన్‌రావ్, సచివాలయాల మండల కోఆర్డినేటర్ అక్కలరెడ్డి అంకిరెడ్డిలు హాజరయ్యారు. ఈసందర్భంగా సంపూర్ణ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజలందరికీ అవసరమైన సేవలను దృష్టిలో ఉంచుకొని జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా వారికి అందిస్తున్నారన్నారు. వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి ప్రజల ఇంటివద్దకే సేవలను అందిస్తున్న ముఖ్యమంత్రి కి మనమంతా కృతజ్ఞతలు తెలుపుకోవాలన్నారు. అనంతరం జగన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా గ్రామ వాలంటీర్లు హౌస్‌హోల్‌డ సర్వే నిర్వహించ ఇప్రజలకు అవసరమైన సర్టిఫికేట్లను , సేవలను ముందుగానే పొందుపరచి సర్టిఫికేట్‌లను ప్రజలకు అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చలంశెట్టి పెంచలయ్య, ఎంపిటిసి సభ్యులు, వైసిపి నాయకులు గుండుబోయిన ఈశ్వరయ్య, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

## మండల విద్యాశాఖాధికారిగా-1 బాధ్యతల స్వీకరణ

**మర్రిపాడు,జులై5ప్రభాతవార్త:** మండల ఇన్‌చార్జ్ విద్యాశాఖ అధికారి-1గా ఆత్మకూరు మండల విద్యాశాఖాధికారి షేక్ నజీర్‌బాషా గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా ఆయన్నున మండలంలోని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కలసి సత్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మర్రిపాడు మండల విద్యాభివృద్ధికి తమ శక్తి వంచన లేకుండా కృషి చేస్తామన్నారు.

## అందరికి సంక్షేమ పదకాలు అందించడమే ధ్యేయం



**వరికుంటపాడు,జులై6,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతివక్కరికి సంక్షేమపదకాలు అందించడమే ముఖ్యమంత్రి జగన్మో హన్‌రెడ్డి ధ్యేయమని వరికుంటపాడు మండలపరిషత్ అధ్యక్షురాలు గవదకట్ల వెంకటలక్ష్మమ్మ అన్నారు.గురువారం మండల పరిధిలోని పెద్దిరెడ్డిపల్లి సచివాలయంకు సంబందించి జగనన్న సురక్ష క్యాంపును నిర్వహించారు.ఈసందర్భంగ ఎం.పి.పి మాట్లాడుతు 11రకాల సర్టిఫికేట్లను ప్రభుత్వం అవసరమైన అబ్దిదారులకు ఉచితంగ యుద్ధప్రాతిపదికన అందిస్తుంది అన్నారు.అనంతరం కందుకూరు డి.ఎల్.డి.ఒ పద్మజ,ఎం.పి.టి.సి సభ్యురాలు బొల్లా ఆదిలక్ష్మమ్మలు లబ్దిదారులకు దృవీకరణ పత్రాలను అందిం చారు. ఈకార్యక్రమంలో తహసిల్‌దార్ సయ్యద్‌ఇక్బాల్,ఎం.పి.డి.ఒ విజయభాస్కర్‌రావు,ఎస్.ఐ విజయ్ శ్రీని వాస్ ,ఎ.పి.ఒ హజరత్,ఎ.పి.యం వైనారూత్,స్తానిక వై.సి.పినేతలు గొల్లా మురళి,హైమారావు, మ స్తానయ్య,ఉదయగిరి ఎ.ఎం.సి మాజీ ఛైర్మన్ షేక్ ఆలీఅహమద్,ఎ.ఎం.సి డైరెక్టర్ దాసరి ఎర్రావో బయ్య,మాజీ మండల కన్వీనర్ తిరుపతినాయుడు,పంచాయతీ కార్యదర్శి సురేష్,ఇతర శాఖల అదికారులు పాల్గొన్నారు.

## చెత్తలో ప్రభుత్వం అందించిన సిరప్‌లు



**వరికుంటపాడు,జులై6,ప్రభాతవార్త:** చిన్నారుల ఎదుగుదల కోసం ప్రభుత్వం అందజేసిన ఐరన్ సిరప్‌లు అంగన్‌వాడీల నిర్లక్ష్యంతో చెత్తబుట్టలో దర్శనమిస్తున్నాయిమండలంలోని పెద్దరెడ్డిపల్లి గ్రామ పరిదిలోని బ్రాహ్మణపల్లి అంగన్‌వాడికేంద్రం సిబ్బంది నిర్లక్ష్యంగ వ్యవహరిస్తు తమ కేంద్రానికి అందజేసిన షుమారు 100కు పైగఐరన్‌సిరప్‌లను అంగన్‌వాడి కేంద్రం వెనుకవైపె చెట్లలో పడవేసివుండడం ప్రభాతవార్త క్లిక్ మనిపించింది ఆమందులు ఎక్స్‌ఫైర్‌డేట్ ఇంకావున్నప్పటికి ప్రభుత్వంఅందించే మందులేకదా అని చులకనాభావంతో చెట్లలో విసిరివేయడం అంగన్‌వాడి సిబ్బంది నిర్లక్ష్యాన్ని ఎండకడుతుంది.పిల్లలకు విలువైన మందులు వేల రూపాల విలువచేసే మందులు అంగన్‌వాడి సిబ్బంది నిర్లక్ష్యంగ విసిరవేయడమైందంటు గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.కాబట్టి ఐ.సి.డి.ఎస్ అదికారులు వైద్యాదికారులు స్పందించి విదులపట్ల నిర్లక్ష్యంగ వ్యవహరిస్తున్న ఆకేంద్ర కార్యకర్తపై కఠినచర్యలు తీసుకోవాలని కోరుచున్నారు.

## సమస్యల పరిష్కారవేదికే జగనన్న సురక్ష



**జలదంకి,జులై6,ప్రభాతవార్త:** సత్వరమే సమస్యలను పరిష్కరించి ప్రజల కష్టాలను తీర్చడమే జగనన్న సురక్ష లక్ష్యమని జమ్మలపాళెం సర్పంచ్ బుర్రి శ్రీవేణి అన్నారు.గురువారం మండలపరిధిలోని జమ్మల పాళెం లో జగనన్న సురక్ష క్యాంపు నిర్వహించారు.స్తానిక సచి వాలయ ఆవరణలో ఏర్పాటుచేసిన క్యాంపు శ్రీవేణి అ ద్యక్ష తన జరిగింది.ఈసందర్బంగ సర్పంచ్ మాట్లాడు తు రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ష్టాత్మకంగ ఈకార్యక్రమానికి శ్రీకారం చుట్టారని దీంతోప్రజలకు అవసరమైన దృవీకరణ పత్రాలను ఎలాంటి రుసుము లేకుండ సత్వరమే అందించడం జరుగుతుందన్నారు.అందుకు అదికారులు,వాలంటీర్లు వారంరోజులముందునుంచే ఇంటింట సర్వేనిర్వహించి అబ్దిదారులకు అవసరమైన సర్టిఫికేట్లను నమోదుచేసి సిద్దంచేశారన్నారు.ఈక్యాంపుద్వారా వారికి పంపిణీచేయడం జరుగుతుందన్నారు.సర్వేచేసిన సందర్బంలో డోర్‌లాక్ అయినవారుంటే ప్రస్తుతం రిజిస్టర్‌చేసి వెంటనే మంజూరు చేస్తారని తెలిపారు.జగనన్న పాలనలో సంక్షేమం అభివృద్ది పార్టీ,కుల,మతాలకు అతీతంగ జరుదుతుందని కావున అందరు దీనిని గుర్తించాలని పిలుపు నిచ్చారు. ఈక్యాంపును కావలి డి.ఎల్.డి.ఒ కనకదుర్గాభవాని పర్యవేక్షించి దృవీకరణ పత్రాలు అర్హులందరికి అందుతున్నాయాలేదా అని పరిశీలించారు.వాలంటీర్లు,ఆశావర్కర్లు,మహిళా పోలీస్‌లను అడిగి ఎవరెవరి జనన దృవీకరణాలు నమోదుచేశారు వంటి వివరాలగుర్చి వాకబుచేశా రు. అనంతరం సిద్దంచేసిన పత్రాలను అందించారు.ఈకార్యక్రమంలో మండల ఉపాద్యక్షుడు పాలవల్లి మాలకొండారెడ్డి,జలదంకి సొసైటి అధ్యక్షుడు రవిరెడ్డి,మాజీ అధ్యక్షుడు గుర్రం జగ్గయ్యానాయుడు,వై.సి.పి యువనేత దనూష్‌నాయుడు,ఎం.పి.డి.ఒ శ్రీధర్,ఎ.పి.ఎం శ్రీధర్,ఇరిగేషన్ ఎ.ఇ రోజ్‌మేరి, పాల్గొన్నారు.

## కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను ఆదిరోహించండి




**గోనుపల్లి(రాపూరు),జూలై 6ప్రభా తవార్త** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్న త శిఖరాలను ఆధిరోహించాలని గోను పల్లిలోని శ్రీ కరుణామయి విద్యాలయం కరస్పాండెంట్ పులిపాటి విజయ్ భరత్ కోరారు. గురువారం గోనుపల్లిలోని కరుణామయి విద్యాలయంలోని విద్యా ర్థులకు ఆయన పాఠ్యపుస్తకా లు,నోటు పుస్తకాలు,మెటిరియల్ పుస్తకాలు ఆంద జేశారు. ఈ సందర్బంగా ఆయమాట్లా డుతూ భగవతి కరుణామాయి శ్రీశ్రీశ్రీ విజయేశ్వరీ దేవి మారుమూల ప్రాంతంలోని విద్యార్దులకు మెరుగైనవిద్యను అందించేందుకు గోనుపల్లి,రాపూరులలో రెండు ఉచిత విద్యాలయాలు స్థాపించడం జరిగిందన్నారు. ఈ విద్యాలయాలలో విద్యార్థులకు ఉచిత విద్యతో పాటుగా ఉచితంగా పాఠ్యపుస్తకాలు,స్టడి మెటిరియల్స్,నోటు పుస్తకాలు యూనిఫాం అందిస్తున్నట్లు తెలిపారు. అమ్మ అశయాలకు అణుగుణంగా విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలనుఆధిరోహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మస్తానయ్య, పాఠశాల ఇన్‌చార్జ్ వెంకట రాముడు,పలువురు విద్యార్దులు,ఉపాధ్యాయులు పాల్గోన్నారు.

## ప్రతి ఒక్కరికి సంక్షేమ పధకాలు అందించేందుకు జగనన్న సురక్ష




**వేపినాపి(రాపూరు),జూలై 6ప్రభాతవార్త** అర్హులైన ప్రతి ఒక్కరికి అన్ని సంక్షేమ పథకాలు అందించేందుకే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిజగనన్న సు రక్ష కార్యక్రమం చేపట్టినట్లు వేపినాపి గ్రా మ సర్పంచ్ పాపకన్ను రాధిక తెలిపారు. గురువారం వేపినాపిసచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అ ర్హులైన వారికి పలు రకాలైన దృవీకరణ పత్రాలు గ్రామసర్పంచ్ రాధిక ఆధ్యక్షతన ఆందజేశారు.రాష్టం లోని పలువురు అనేక పధకాలకు అర్హులైనప్పటికి వారికి అందుకుసంబందించిన సరైన ధృవీకరణ పత్రా లు లేక వారికి సంక్షేమ పలాలు ఆందడం లేదని గుర్తించిన ముఖ్యమంత్రి వారికి అవసరమైన ధృవీకరణ పత్రాలను ఆందజేసేందుకు జగనన్న సురక్ష కార్యక్రమం ప్రవేశపట్టి ప్రజలకుఎటువంటి ప్రయాసలు లేకుండా ఉచితంగా వారికి అవసరమైన ధృవీకరణ పత్రాలు అందిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాపూరు పి.ఎ.సి.ఎస్ ఆధ్యక్షుడు పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి, యంపీటీసి మన్నేం సింధూజా,మండల జెసిఎస్ కన్వినర్ దందోలు లక్ష్మీనారాయణ రెడ్డి,తహశిల్దార్ వై.సుభాషిణి, వివిద శాఖల అధికారులు, సచివాలయం సిబ్బంది, సచివాలయం పరిధిలోని లబ్దీదారులు,వాలంటీర్లు పాల్గోన్నారు.

## డిఎల్‌డివోచే సచివాలయం తనిఖీ



**బిట్రగుంట, జులై 6 ప్రభాతవార్త** బోగోలు మండలం విశ్వనాధరావుపేట 1వ సచివాలయాన్ని కావలి డిఎల్‌డివో ఎస్.కనకదుర్గాభవాని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ నెల 11వ తేదిన జగనన్న సురక్ష క్యాంప్ నిర్వహిస్తున్నందున అందులో భాగంగా సచివాలయ సిబ్బంది, వాలంటీర్లతో సన్నాహక సమావేశం నిర్వహించారు. లబ్దిదారుల నుండి సర్వే ద్వారా చేపట్టిన అవసరమైన ధృవీకరణ పత్రాలు సిద్ధం చేయడంలో పలు సూచనలు ఇచ్చి పకడ్బందీగా కార్యక్రమాన్ని చేపట్టాలని ఆమె ఆదేశించారు. ఆమె వెంట ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, సచివాలయ కార్యదర్శి ఆర్.చైతన్య తదితరులు వున్నారు.

## నిడుముసలి సాయిబాబా మందిరంలో వేడుకలు

**ఇందుకూరుపేట, జూలై 6, ప్రభాతవార్త** మండలంలోని నిడిముసలి గ్రామంలో దైవ భక్తులు దువ్వూరు మధుసూదన్‌రెడ్డి పవనమ్మ దంపతులు కుటుంబంతో సహా గురువారం గురు పూర్ణిమ ఉత్సవాలలో భాగంగా తమ గ్రామంలోని శ్రీ షిర్డీ సాయిబాబా మందిరంలో పూజలు నిర్వహించి దాదాపు వెయ్యి మందికి పైగా అన్నదానం నిర్వహించారు. చుట్టు పక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు తరలివచ్చి షిర్డీ సాయిబాబాను భక్తిశ్రద్ధలతో పూజించారు. ఆలయంలో శ్రీషిర్డీ సాయిబాబాపై ఆలపించిన భక్తి గేయాలు భజనలు భక్తులను ఆకట్టుకున్నాయి. పల్లకి సేవ ఆకర్షణగా నిలిచింది. శ్రీ సాయిబాబా నామ జపంతో ఆలయం మార్మోగింది. నాదస్వర విద్వాంసుల ఆధ్వర్యంలో దైవ సంకీర్తనలు పాటలు విశేషంగా ఆకర్షించాయి. ఆలయ అర్చకులు స్వామివారికి బక్తిశ్రద్దలతో పూజలు జరిపి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేవారు. ఈ సందర్భంగా మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ తాను గ్రామ అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని దైవ కార్యాలు చేయడం జరుగుతుందన్నారు. ఈ దంపతుల సహాయ సహకారాలతో గ్రామంలో మహాలక్ష్మమ్మ ఆలయం పున:ప్రతిష్ఠ అలగ నాథ స్వామి గుడిలో గరుత్మంతు విగ్రహ ప్రతిష్ఠ అరుంధతి వాడలో మాతమ్మ గుడి ప్రహరి నిరామ్మణం, హరిజన వాడలో పోలేరమ్మ, గుడిరాజు కాలనీలో పోలేరమ్మ గుడి, కుర్తిపాడు హరిజనవాడలో దేశమ్మ గుడితో పాటు అనేక సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా గుర్తింపు పొందారు. గ్రామంలోని ఉన్నత పాఠశాలలో స్టేజి నిర్మాణానికి లక్ష రూపాయలు వెచ్చించి నిర్మించారు. గ్రామంలో హెల్త్ సెంటర్ నిర్మాణంలో దాదాపు 8 లక్షలు సొంత నిధులు అదనంగా ఖర్చు పెట్టి నాణ్యత ప్రమాణాలను కాపాడారు, అనేక సేవా కార్యక్రమాలలో పేద వర్గాలను ఆదుకుంటూ గ్రామ పంచాయతీలో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది. ఆక్వా రంగంలో నూతన పద్ధతులు తెలుసుకునేందుకు అనేక విదేశాలు సందర్శించి కొత్త ప్రయోగాలకు తెర లేపారు. ఈ ఆదర్శ దంపతుల సేవలను స్థానికులు కొనియాడుతున్నారు.

## నేడుజగదేవిపేటలో లేగదూడల అందాల పోటీలు

**ఇందుకూరుపేట, జూలై 6, ప్రభాతవార్త** మండలంలోని జగదేవి పేట గ్రామంలో రైతు భరోసా కేంద్రం వద్ద శుక్రవారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో లేగ దూడల అందాల పోటీలు, కాఫ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు జగదేవి పేట పశువైద్యశాల డాక్టర్ గజ్జె నాగేంద్ర తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయ్‌కుమార్, డీఎల్‌డీ ఏఈఓ డాక్టర్ టి.సోమయ్య, జిల్లా జాయింట్ డైరక్టర్ డాక్టర్ బి.మహేశ్వరుడు, ఇందుకూరుపేట ప్రాంతీయ పశువైద్యశాల ఏడీ డాక్టర్ బి.మురళీకృష్ణ, స్థానిక నేతలు భట్టేపాటి నంరేద్ర రెడ్డి, వెంకట రమణారెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, సునీల్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పాల్గొంటున్నట్లు తెలిపారు.

## ప్రాంతీయ పశువైద్యశాలలో కుక్కలకు టీకాలు



**ఇందుకూరుపేట, జూలై 6, ప్రభాతవార్త** ఇందుకూరుపేట ప్రాంతీయ పశువైద్యశాల ద్వారా గురువారం పెం పుడు, 43 వీధి కుక్కలకు రాబిస్ వ్యాది నిరోధక టీకాలు వేశారు. మండలంలోని జగదేవి పేట ముదివర్తి పాలెం,మైపాడు గ్రామాల్లో 112 పెంపుడు కుక్కలకు వ్యాది నిరోధక టీకాలు వేశారు. ఇందుకూరుపేట ప్రాం తీయ పశు వైద్యశాలలో రైతులకు జూనోటిక్ వ్యాధులైన రేబిస్, యంత్రక్స్ టీవీ లాప్టో స్పిరోసిస్, బర్డ్ ఫ్లూ తదితర వ్యాధుల గురించి వాటి జాగ్రత్తలు గురించి పశువైద్యులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పశు వైద్యశాల ఏడీ డాక్టర్ బి.మురళీకృష్ణ, ఎల్ఎస్ఏ శానంపూడి రవి, ఓఎస్ ఇండ్ల రమేష్, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## 2024 ఎన్నికల్లో ప్రజా దీవెనలతో తిరిగి వైకాపా అధికారం



**తోటపల్లి గూడూరు, జూలై 6, ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తరచూ ఆయా సభలలో మాట్లాడుతూ వై నాట్ 175 మాట 2024 ఎన్నికల్లో స్పష్టం రుజువు అవుతున్నట్లు నెల్లూరు జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షులు మండల సచివాలయాల కమిటీ ఇన్‌ఛార్జి తలమంచి సురేంద్రబాబు, విజయ డెయిరి మా జీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. గురు వారం తన స్వగృహంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. 2019 ఎన్నికల్లో జగన్‌మోహ న్‌రెడ్డికి 51శాతం ఓట్లు వచ్చాయన్నారు. అయితే అధికారంలో ఉన్న ఓ రాజకీయ పార్టీకి ఓటింగ్ శాతం తగ్గడం సహజమని అన్నారు. కానీ ఐదు సంవత్సరాల తర్వాత 2024 రాను న్న ఎన్నికల్లో అదే 51శాతం ఓట్ల మెజార్టీతో జగన్‌మోహన్‌రెడ్డి సాధించనున్నట్లు ప్రముఖ సర్వే సంస్థలు వెల్లడించడంగమణించాలన్నారు. భారతదేశ చరిత్రలో ఈ ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతుందన్నారు. ఆయా సర్వేల ప్రకారం రెండో దఫాఅతి పెద్ద మూడో పార్టీగా వైసీపీ అవతరించబోతుందని తేల్చినట్లు ఆయన తెలిపారు. ఈ విషయం గ్రహించిన కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి తన వంతు అండదండలు అందిస్తున్నట్లు చెప్పారు. కానీ నిజాన్ని గ్రహించకుండా అండదండలు అందిస్తున్నట్లు చెప్పారు. కానీ నిజాన్ని గ్రహించకుండా అవాస్తవాలను ప్రచారం చేస్తున్న ఎల్లో మీడియా వక్రీకరణలు ప్రజలు మేధావులు విశ్లేషకులు నమ్మడం లేదని అన్నారు. పాలనా సత్తాతో ఇటు టీడీపీ, జనసేనలకు సరైన సమాధానం చెప్పడంలో ఆ పార్టీలకు గట్టి సమాధానం చెప్పడం ప్రజలు గ్రహించాలన్నారు. కరోనా సమయంలో కరోనాతో సహజీవనం చేయాల్సి వస్తుందన్న ఆయన మాట నిజమని రుజువైందన్నారు. ధైర్యంగా ఉండాలన్న ఆయన సూచన ప్రజలు పాటించారన్నారు. ప్రతిపక్ష నేతలు అవహేళన చేసినప్పటికి ఎల్లో మీడియా అసత్య కథనాలు రాతలు ప్రజలు తిరస్కరించినట్లు తెలిపారు. ప్రస్తుతం జగనన్న సురక్ష సర్వే ద్వారా అనేక కుటుంబాలకు అవసరమైన వివిధ రకాల సర్టిఫికేట్లు పొందడానికి వీలు కలిగిందని 2024 ఎన్నికల్లో ఆయన విజయం తథ్యమన్నారు.

## బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం

**మర్రిపాడు, జులై5ప్రభాతవార్త:** చుంచులూరు ఉన్నతపాఠశాలలో పనిచేసి ఇతర పాఠశాలలకు బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు రమేష్, రేవతి, రబ్బాని, వెంకటరెడ్డి, మాధవరావ్, రమణయ్య, మంజుల , ఓబయ్య, పద్మలను పాఠశాల ఉపా ధ్యాయులు, విద్యార్థులు , గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ప్రధానోపా ధ్యాయులు సుధాకర్ మాట్లాడుతూ బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు ఎంతో నిబద్ధతతో , అంకిత భావంతో పనిచేసి గ్రామస్తుల మన్ననలను పొందారన్నారు. పాఠశాల అభివృద్ధికి వారు చేసిన సేవ లను ఘనంగా కొనియాడారు. విశ్రాంత మండల విద్యాశాఖాధికారి జొన్నా సత్యనారాయణ, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మెన్ విష్ణుకుమార్ రెడ్డి, రిటైర్డ్ ఉపాధ్యాయులు అరుణ, ఎంఆర్‌జి రాజేంద్రకుమార్, ఉపాధ్యాయులు రమణయ్య, అశోక్, మల్లిఖార్జున, పెంచలరావ్, శివశంకరయ్య, నయీమ్ పాల్గొన్నారు.

## ఉయ్యాలపల్లిలో గడప గడపకు మన ప్రభుత్వం

**కలువాయి, జూలై6ప్రభాతవార్త** మండలంలోని ఉయ్యాలపల్లి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమన్ని గురువారం నిర్వహించారు. వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త,స్టేట్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ బోర్డు ఛైర్మన్‌నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి,కలువాయి జడ్‌పీటీసి బులగాకుల అనీల్ కుమార్ రెడ్డితో కలసి కార్యక్రమం నిర్వహించారు.సంక్షేమ పథకాల ద్వారా లబ్ధీ పోందిన లబ్ధీదారులకు ముద్రించిన సంక్షేమ బావుటా కరపత్రాన్ని గడప గడపకు తిరుగుతూ వారికి అందించి ఏ మేర సంక్షేమ పథకాలను పోందారో వారికి వివరించారు. ముందుగా గ్రామంలోకివచ్చిన రాంకుమర్ రెడ్డికి అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జగన్ అన్న సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఒక్కరికి మేలు జరిగేలా జగన్‌మోహన్ రెడ్డి కృషి చేస్తున్నట్లురాబోయే ఎన్నికలలో మరలా జగన్‌మోహన్ రెడ్డిని ఆధరించి రెండవ సారి ముఖ్యమంత్రిగా అవకాశం ఇవ్వాలనికోరారు. ఈ కార్యక్రమంలో యంపీపీ ఆర్.లక్ష్మీ దేవి, వైస్ యంపీపీ పి. పెంచల నరసా రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ మాచిరెడ్డి వెంకటకృష్ణా రెడ్డి, సోసైటీ ఆధ్యక్షుడు చల్లా సుబ్బరామి రెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ మాదాసు యజ్ఞపవన్,నాయకులు,ఛాన్‌బాషా,ఎస్‌కె మస్తాన్ కార్యకర్తలు,అభిమానులు పాల్గోన్నారు.

## యువతకు ఆదర్శప్రాయుడు శ్యాంప్రసాద్ ముఖర్జి

**నెల్లూరు జూలై 6, ప్రభాతవార్త-వైద్యం** దేశ అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన మహోన్నతవ్యక్తి కోల్‌కత్తా విశ్వవిద్యాలయం మాజీ కులపతి, మాజీ కేంద్రమంత్రి దివంగత శ్యాంప్రసాద్‌ముఖర్జి అని, నేటి యువతకు ఆదర్శప్రాయుడని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు సన్నపురెడ్డి సురేష్‌రెడ్డిలు కొనియాడారు. గురువారం నగరంలోని రామ్మూర్తినగర్‌లో ఉన్న బీజేపీ జిల్లా కేంద్ర కార్యాలయంలో 122వ శ్యాంప్రసాద్ ముఖర్జి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంజనేయరెడ్డి, సురేష్‌రెడ్డి, కందికట్ల రాజేశ్వరిలు మాట్లాడుతూ 1901 జూలై 6న జన్మించిన ముఖర్జి జాతీయ వాద నాయకులలో ప్రముఖుడన్నారు. 33ఏళ్ళ వయస్సులోనే హైకోర్టులో న్యాయవాదిగా, విశ్వవిద్యాలయపు కులపతిగా అతి చిన్న వయస్సులోనే సాధించిన వ్యక్తన్నారు. దేశ స్వాతంత్ర్యానంతరం సైద్ధాంతికంగా నెహ్రూ ప్రభుత్వంతో విభేదించి, రాజీనామా చేసిన తొలి మంత్రి శ్యాంప్రసాద్ ముఖర్జి అన్నారు. దేశం కోసం వారి కుటుంబం సర్వస్వం త్యాగం చేశారని పేర్కొన్నారు. భారతదేశం కోసం ప్రాణాలను అర్పించారన్నారు. జమ్ముకాశ్మీర్‌కి ప్రత్యేకహోదా ఉండకూడదని, ప్రత్యేక దేశంగా పరిగణించకూడదని ఏక్ దేశ్‌మే ప్రధానమంత్రులు ఉండకూడదని ఆనాడే ఆయన కోరారన్నారు. కాశ్మీర్ ఉద్యమంలో పాల్గొన్నారన్నారు. 1951లో భారతీయ జన సంఘ్ పార్టీని స్థాపించి, వ్యవస్థాపక అధ్యక్షుడిగా మే 23 1953 దాకా, ఆయన మరణించే వరకు ఆపార్టీకి అధ్యక్షుడిగా కొనసాగారన్నారు. ఆనాడే కాశ్మీర్‌లో భారతదేశ ఎగురవేసేందుకు పోరాడిన వ్యక్తి శ్యాంప్రసాదన్నారు. అప్పుడు జమ్ముకాశ్మీర్‌లోని జైలు ఆయన మరణించడం జరిగిందన్నారు. ఆయన ఆశయాన్ని నేడు మోదీ నెరవేర్చడం జరిగిందన్నారు. దేశంలో జన్మించిన అరుదైన వ్యక్తుల్లో అరుదైన వ్యక్తి శ్యాంప్రసాద్ ముఖర్జీ అన్నారు. ఈ కార్యక్రమంలో యర్రబోలు రాజేష్, కాలం బుజ్జిరెడ్డి, పులిచెర్ల వెంకటనారాయణరెడ్డి, కుడుముల గిరికుమార్‌గౌడ్, కాయల మధు, మహేందర్‌యాదవ్, సుమన్ ప్రజాదపతి, శ్రీనివాసులురెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నారా లోకేష్ యువగళం పర్యటన వివరాలు వెల్లడించిన మాలేపాటి



**కావలి, జులై 6 ప్రభాతవార్త** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర పెద్దఎత్తున విజయవంతం చేయాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు పిలుపునిచ్చారు. కావలి టిడిపి కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో యువగళం పాదయాత్ర పర్యటన వివరాలను మాలేపాటి వెల్లడించారు. ఈ నెల 7వ తేది సాయంత్రం 5 గంటలకు పైడేరు వంతెన దగ్గర కావలి నియోజకవర్గం అల్లూరు మండలం లోనికి ప్రవేశిస్తుందన్నారు.అదే రోజు రాత్రి అల్లూరులోని రాకేష్ హాస్పిటల్‌కు ఎదురుగా వున్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేసిన శిబిరంలో బస చేస్తారన్నారు. 8వ తేది ఉదయం 9 గంటలకు పాదయాత్ర మొదలవుతుందన్నారు. అల్లూరు నుండి ఇస్కపల్లి వరకు ఈ పాదయాత్ర సాగుతుందన్నారు. ఇస్కపల్లిలో మధ్యాహ్నం విరామం వుంటుందన్నారు. సాయంత్రం 4 గంటలకు లోకేష్ పాదయాత్ర పాతపాలెం మీదుగా తాటిచెట్లపాలెం, పాత బంగారుపాలెం, అలిచెర్లబంగారుపాలెం, ఎన్టీఆర్ సర్కిల్, కొత్తకడపాలెం, వడ్డిపాలెం వరకు సాగుతుందన్నారు. వడ్డిపాలెంలో రాత్రి బస చేస్తారన్నారు. 9వ తేది ఉదయం 9 గంటలకు లోకేష్ పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. జువ్వలదిన్నె నుండి వెంకటేశ్వరపురం, అన్నగారిపాళెం, నడింపల్లి రోడ్డు, మామిళ్ళదొరువు, పూలదొరువుల మీదుగా తుమ్మలపెంట వరకు పాదయాత్ర సాగుతుందన్నారు. తుమ్మలపెంటలో మధ్యాహ్న భోజన విరామం వుంటుందన్నారు. సాయంత్రం 4 గంటలకు తుమ్మలపెంట సెంటర్ నుండి మన్నంగిదిన్నె, కొనదిన్నె, ఆముదాలదిన్నె వరకు పాదయాత్ర సాగుతుందన్నారు. రాత్రి ఆముదాలదిన్నె సెంటర్‌లో బస చేస్తారన్నారు. 10వ తేది సాయంత్రం 4 గంటలకు ఆముదాలదిన్నె సెంటర్ నుండి కొనదిన్నె గిరిజన కాలనీ, అంబేద్కర్‌నగర్, శివాలయం, పోలేరమ్మగుడి, కృష్ణుడు బొమ్మ సెంటర్, ఐదులాంతర్ల సెంటర్ మీదుగా పొట్టి శ్రీరాములు సెంటర్‌కు పాదయాత్ర చేరుతుందన్నారు. పొట్టి శ్రీరాములు సెంటర్‌లో బహిరంగ సభ వుంటుందన్నారు. ప్రజలనుద్దేశించి నారా లోకేష్ మాట్లాడతారన్నారు. ఇక్కడి నుండి ఉదయగిరి ఫ్లైవోవర్ బ్రిడ్జి మీదుగా జనతాపేట, వైకుంఠపురం నుండి కొత్తపల్లి వరకు పాదయాత్ర సాగుతుందన్నారు. కొత్తపల్లిలో రాత్రి బస చేస్తారన్నారు. 11వ తేది ఉదయం కొత్తపల్లి వద్ద 2 వేల కిలో మీటర్ల మైలు రాయి పైలాన్ ప్రారంభోత్సవం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ అగ్రనేతలు తరలివచ్చి పాల్గొంటారన్నారు. సాయంత్రం 4 గంటలకు రాజువారిచింతలపాళెం మీదుగా ఉదయగిరి నియోజకవర్గంలోకి నారా లోకేష్ పాదయాత్ర సాగుతుందని మాలేపాటి సుబ్బానాయుడు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి పట్టణ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్‌బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతిబాబురావు, టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎజిపి పోట్లూరి శ్రీనివాసులు, టిడిపి రైతు విభాగం జిల్లా ఉపాధ్యక్షులు బొట్లగుంట శ్రీహరినాయుడు, మొగిలి కల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా పనిచేయాలి

**కలువాయి, జూలై 6ప్రభాతవార్త** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందరూ ఎదగాలనే సదుద్దేశంతో సంక్షేమ పథకాల ద్వారాఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు ఆసరాగా నిలుస్తున్నారని ఇందుకు ప్రతి ఒక్కరు ఆయన ఆలోచనలకు అనుగుణంగాపనిచేయాలని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారంమండలంలోని కేశమనేని పల్లి, వేరుబోట్లపల్లి సచివాలయాల పరిధిలో నిర్వహించిన జగనన్న సురక్షా కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మన్ ఆనం అరుణమ్మలు పాల్గోన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారికి మంచి చేయాలనే సంకల్పంతో జగన్‌మోహన్ రెడ్డి పార్టీ అధికారంలోకివచ్చిన తరువాత ఏ ప్రభుత్వాలు చేయని విధంగా సేవలు అందిస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు అందించడంలో అర్హులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కలిగి వుండేలా జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలుఅందించడం జరుగుతుందని జడ్‌పిటీసి బులగాకుల అనీల్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిసిఇఓ చిరంజీవి, యంపీపీ ఆర్.లక్ష్మీ దేవి, వైస్ యంపీపీ పంగా పెంచలనరసా రెడ్డి, సోసైటీ ఛైర్మన్ చల్లా సుబ్బరామి రెడ్డి,పార్టీ మండల కన్వీనర్ మాచిరెడ్డి వెంకటకృష్ణా రెడ్డి, కేశమనేని పల్లి,పెరంకోండ సర్పంచ్‌లు సంకల కృష్ణ,బి.వజ్రమ్మ,తహశిల్దార్ జి.స్వర్ణ, యంపీడీఓ నారాయణ, అధికారాలు,వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గోన్నారు.

## నిందారోపణలు చేస్తే ప్రజల్లో వారే చులకన అవుతారు

**కందుకూరు, జూలై6, ప్రభాతవార్త** వెకిలితనంగా,ప్రాచుర్యం కోసం మాట్లాడితే ఆదే వారిని వెంటాడు తుందని,ఎవరి జెండా,ఆ జెండా ఏమిటో ప్రజలకు తెలుసునని ప్రతిపక్ష పార్టీ నాయకులను ఉద్దేశించిఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు.గురువారం ఉదయం వైసీపీ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే మానుగుంటు మహీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకులు పర్సంటేజీల కోసం అభివృద్ధి పనులు చేశానని మాట్లాడుతున్నారని,ఆకాశం మీద ఉమ్మితే అది తిరిగి వారిమీదే డుతుందనేది గమనించాలన్నారు.బడేవారిపాలెం,పోలినేనిపాలెం,ఉప్పుటేరులపై నిర్మించిన బ్రిడ్జిలు ఎవరి స్వలాభం కోసం నిర్మించానో వారు చెప్పాలన్నారు.నిరంతరం ప్రజా సంక్షేమంకోసం,ప్రజా ఉపయోగ కార్యక్రమాలను చేపట్టడమే తన అభిమతం అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.మాట అదుపులో ఉండేలా మాట్లాడాలని ఎవరేం మాట్లాడేదిప్రజలు నిరంతరం గమనిస్తూ ఉంటారని విషయాన్ని నాయకులు గుర్తుంచు కోవాలన్నారు.కందుకూరు-తెట్టు డబుల్‌రోడ్డు నిర్మాణం ఎవరి స్వలాభం కోసం నిర్మించాను,ఎక్కడ పరంటేజీలు తీసుకున్నానో వారు చెప్పాలన్నారు.మహీధర్‌రెడ్డి అవినీతిపై వారు పార్టీ వాళ్ళ మధ్య బ్యాలెట్ నిర్వహిస్తే ఎవరు ఏమిటనేది తెలుస్తుందని ఆయన ఈ సందర్భంగా ఘాటుగా స్పందించారు.నిరాధారణ ఆరోపణలు ప్రజల్లో చులకన భావనలకు గురిచేస్తాయని వారు తెలుసుకోవాలన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో బాబు జగజ్జీవన్‌రావు వర్ధంతి వేడుకలు



**కందుకూరు, జూలై6, ప్రభాతవార్త** స్వాతంత్ర సమరయోధుడు,మాజీ ఉపప్రధాని బాబు జగజ్జీవన్‌రావు వర్ధంతిని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు.తెలుగుదేశం పార్టీ కార్యాల యంలో ఆయన చిత్రపటానికి ,చర్చి సెంటర్లోని జగజ్జీవన్ రామ్ విగ్రహానికి టిడిపి ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వర రావు,ఎమ్మెల్యే కంచర్ల శ్రీకాంత్,మాజీ శాసనసభ్యులు దివి శివరాం పూలమాలలు వేసి నివాళులర్పించారు.సమసమాజ స్థాపనకు జగజ్జీవన్‌రామ్ ఎంతో కృషి చేశారని,బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని నేతలు కొనియాడారు.ఆయన ఆశయాలు నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిలకపాటి మధు,చదలవాడ కొండయ్య,షేక్.రఫీ,గోచిపాతల మోషే,ఏడుకొండలు,పసుపులేటి శ్రీనివాసులు,రాయపాటి శ్రీనివాసరావు,రెబ్బవరపు మాల్యాద్రి,మున్నా,పులి నాగరాజు,సలాం,శిఖామ ణి, బెంజిమన్,లింగాబత్తిన మాల్యాద్రి,సుబ్బారావు,మాల్యాద్రి,అక్కిలగుంట ప్రకాశం,ఎస్తేరమ్మ,బోయిన దివాకర్ పలువరు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## యువగళం పాదయాత్ర విజయవంతంపై కేడర్‌ని అప్రమత్తం చేసిన మాలేపాటి



**కావలి, జులై 6 ప్రభాతవార్త** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై గురువారం సాయంత్రం కావలి రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు విస్తృత సమావేశాలు నిర్వహించి సూచనలు అందజేశారు. రూరల్ మండలంలోని ఆముదాలదిన్నె పంచాయతీ వెంకటేశ్వరపురం, లక్ష్మీపురం, అన్నగారిపాళెం పంచాయతీ కుమ్మరిపాళెం, సింగిరి గిరివారిపాళెం, ఒట్టూరు గ్రామంలోని రాములవారి దేవాలయం వద్ద మాలేపాటి సమావేశాలు నిర్వహించారు. లోకేష్ పాదయాత్రను కనీవినీ ఎరుగని రీతిలో విజయవంతం చేయాలని నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మత్స్యకార గ్రామాలలో ప్రత్యేకతను చాటిచెప్పాలన్నారు. సింగిరి గిరివారిపాళెంలో నెలకొని వున్న తాగునీటి సమస్య పరిష్కారానికి గ్రామస్తుల కోరిక మేరకు అక్కడికక్కడే మాలేపాటి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సమావేశాలలో రూరల్ మండల టిడిపి పార్టీ అధ్యక్షులు ఆవుల రామకృష్ణ, మండల నేతలు వాయిల శ్రీని వాసులు, పులి రమేష్ యాదవ్, కాలంజి వెంకటేశ్వర్లు, చెంచంగారి పోతురాజు, తాతా శివ,నరసింహారావు, మోర్ల సుధాకర్, మందా కిషోర్, శేషయ్య, పిన్ని మీరయ్య, అప్పనగిరి శ్రీనివాసులు, సోమయ్య, పరి శుద్ధరావు, యేసుబాబు, రామారావు, తిరుపతి, తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## అల్లూరులో గడపగడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే



**అల్లూరు, జులై 6 ప్రభాతవార్త** అల్లూరులోని శివాలయం వీధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారం కావలి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి చేపట్టారు. ముందుగా అల్లూరు రాజుల వీధిలోని వైసిపి పార్టీ కార్యాలయంలో బాబు జగజ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా ఆయ ఎన చిత్రపటానికి పూలమాల వేసి నివా ళులర్పించారు. అనంతరం గడపగ డపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు వివరించారు. ఎన్నికల మేనిఫెస్టోలోని హామీలను 98 శాతం పూర్తి చేసిన ఘనత జగన్మోహన్‌రెడ్డి దక్కుతుందన్నారు. మరలా సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఫణికుమార్, అల్లూరు మండల వైసిపి సీనియర్ నాయకులు నీలం సాయికుమార్, మేడా కృష్ణారెడ్డి,కొడూరు సాధిక్‌రెడ్డి, ఊటు శ్రీకాంత్‌రెడ్డి, మేడా శ్రీనివాసులరెడ్డి, మాధవ్, నిమ్మల భాస్కర్, బత్తుల మోహన్‌రెడ్డి, పెసల పోలయ్య, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## లోకేష్‌కు ఘనస్వాగతం



లోకేష్‌ను సన్మానిస్తున్న నేతలు



1900 కిమీ పాదయాత్ర సూచికగా శిలాఫలకం



బుచ్చిలో లోకేష్ బహిరంగ సభకు హాజరైన ప్రజలు



గజమాలతో లోకేష్‌కు స్వాగతం పలుకుతున్న నేతలు

**బుచ్చి(నెల్లూరు), జులై 6 ప్రభాతవార్త:** బుచ్చిలో నారా లోకేష్‌పాదయాత్రకు విశేష స్పందన లభించింది. బహిరంగసభకు భారీగా ప్రజలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు మాజీ మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆనం రామనారాయణరెడ్డి, సీనియర్‌నాయకులు మాజీ శాసనసభ్యులు పోలంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, పెళ్లకూరు శ్రీనివాసులురెడ్డి, వేమిరెడ్డి పట్టాభిరామిరెడ్డి, చెంచలబాబుయాదవ్ , చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి .అధికారప్రతినిధి చెముకుల కృష్ణ చైతన్య హాజరైయ్యారు.అలాగే మండల నాయకులు నెల్లూరు ప్రభాకర్‌రెడ్డి,ఎంవి శేషయ్య,బత్తల హరికృష్ణా,తాళ్ల నరసింహస్వామి,బండ్లకొండయ్య, జూగుంట పురుషోత్తమ్,నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు జూగుంట స్నేహలత, కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్,దుగ్గిశెట్టి హరినాద్,వింజంరామానాయుడు,వింజం మహేష్‌నాయుడు,జొన్నవాడ సర్పంచ్ కందికట్టు పెంచలయ్య,దొడ్ల కోదండరామిరెడ్డి,ఇమ్మడిశెట్టి సుబ్బారావు,ఇమ్మడిశెట్టి గోవిందయ్య,రజకపార్లమెంటరీ నాయకులు వల్లూరు శ్రీనివాసులు,యూత్‌నాయకులు దశరద్,వాణిజ్య విభాగం నాయకులు తిరివీది రాధాకృష్ణయ్య,వేల్చూరు సురేష్,రైతు విభాగం నాయకులు వంగపాటి మాల్యాద్రి, మైనార్టీనాయకులు అక్తర్,ఖాదర్‌భాషా,చోటు,షబ్బీర్, మండలంలోని పలువురు నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గోన్నారు,చెల్లాయపాళెం వద్ద నుండి సాగిన పాదయాత్రకు ప్రజల నుండి ఘన స్వాగతం లభించింది,అంబేద్కర్ విగ్రహం వద్ద జూగుంట పురుషోత్తమ్ క్రేన్‌తో నారాలోకేష్‌బాబుకి గజమాలల వేశారు.మైనార్టీనాయకులు ఫ్రూట్స్‌తో గజమాలలు వేసి ఘనంగా స్వాగతించారు.చెన్నూరురోడ్డులో వ్యాపారస్తులు ఘనంగా స్వాగతం పలికారు. బండ్ల కొండయ్య కుటుంసభ్యులు గజమాలలతో ఘనంగా స్వాగతం పలికారు. పార్టీ కార్యాలయం వద్ద మహిళా అధ్యక్షులురాలు జూగుంట స్నేహలత నారాలోకేష్‌కి అంబేద్కర్ చిత్రపటం బహుకరించారు. అడుగడుగున ప్రజలు నారాలోకేష్‌కి ఘనంగా స్వాగతం పలికారు.